
ఆంధ్రజ్యోతి
www.andhrajyothy.com
నిజామాబాద్
20 బుధవారం 23 ఆగస్టు 2017


మొదటి బహుమతిని అందుకుంటున్న బాలికల జట్టు

వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేటలో ఈనెల 19 నుంచి 21 వరకు జరిగిన అంతర్ జిల్లాల సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో జిల్లా బాలబాలికల జట్లు విజయకేతనం ఎగురవేశాయి. బాలికల జట్టు మొదటి స్థానంలో నిలవగా.. బాలుర జట్టు మూడో స్థానంలో నిలిచింది.

వరంగల్‌లో జిల్లా విద్యార్థుల జయకేతనం

- మొదటి స్థానంలో నిలిచిన బాలికలు
- మూడో స్థానాన్ని కైవసం చేసుకున్న బాలుర జట్టు



పింఛన్లపై సమ్మెట!

- తపాలా ఉద్యోగుల సమ్మెతో నిలిచిన సేవలు
- పింఛన్ల పంపిణీకి ఆటంకం
- అయోమయంలో నెలవారీ పింఛన్‌దారులు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, దివ్యాంగులు
- సర్కారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తున్న బాధితులు -2లో

తపాలా ఉద్యోగుల సమ్మె పింఛన్ల పంపిణీకి ఆటంకంగా మారింది. పోస్టల్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ ఈనెల 16 నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మె రోజురోజుకూ ఉధృతమవుతోంది. సమ్మెలో భాగంగా ఉద్యోగులు విధులను బహిష్కరించి ఆందోళన చేపడుతుండడంతో అన్ని చోట్లా పోస్టాఫీసులకు తాళాలు పడ్డాయి. దీంతో పోస్టల్ సేవలు నిలిచిపోవడంతో పాటు పింఛన్ల పంపిణీకి సైతం బ్రేక్ పడింది. ఫలితంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి పింఛన్ల పంపిణీకి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.





- ప్రజాభిప్రాయ సేకరణలో మంచిప్ప రిజర్వాయర్ నిర్వాసితుల డిమాండ్
- సీఎం నియోజకవర్గంలో ఇచ్చినట్లుగా పరిహారం ఇవ్వాలని కోరిన తొమ్మిది గ్రామాల నిర్వాసితులు
- ప్రశాంతంగా సాగిన ప్రజాభిప్రాయ సేకరణ
- హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు పార్టీల నాయకులు

న్యాయం చేస్తేనే.. భూములిస్తాం..

తరతరాల నుంచి ఇక్కడే ఉంటున్నాం.. ఇప్పుడు భూములు తీసుకుంటామంటున్నరు.. ప్రాజెక్టు కడతామంటున్నరు.. మరి మేమెక్కడికి పోవాలి.. ఎలా బతకాలి.. మీరిచ్చే పరిహారం మాకు సరిపోదు.. మాకు అన్ని విధాలా న్యాయం చేస్తేనే మా భూములు ఇస్తాం.. అంటూ మంచిప్ప భూ నిర్వాసితులు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో అధికారులకు తేల్చి చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని 20, 21వ ప్యాకేజీల కింద నిర్మిస్తున్న మంచిప్ప రిజర్వాయర్‌పై ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో ఇచ్చినట్టుగానే తమ భూములకు సైతం పరిహారం ఇవ్వాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు.




.....వివరాలు 7లో

ఉపాధి పనులను పకడ్బందీగా చేయించండి..

- అధికారులు ఇలా వెళ్లి.. అలా వస్తే కుదరదు
- ప్రభుత్వ సొమ్మును వృథా చేయొద్దు
- స్థాయీ సంఘ సమావేశంలో అధికారులకు జడ్పీ చైర్మన్ ఆదేశం
- ఫలితం దక్కాలని సూచన

8లో

ఉద్యమ బాటలో ఉపాధ్యాయులు



2

1067 అడుగులకు చేరిన ప్రాజెక్టు నీటిమట్టం

వచ్చి చేరుతున్న 68వేల క్యూసెక్కుల వరదనీరు

మహారాష్ట్రలోని విష్ణుపురి ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత

విష్ణుపురి నుంచి వచ్చి చేరుతున్న 26వేల క్యూసెక్కుల నీరు

మరో రెండు టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉందని ప్రాజెక్టు అధికారుల అంచనా

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న వరద


కొత్త నీటితో జలకళను సంతరించుకున్న ఎస్సారెస్పీ

[ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ]

వినాయక ప్రతిమల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

● ఆనంద్‌కుమార్, ఏసీపీ, నిజామాబాద్ డివిజన్

నిజామాబాద్ నగరంతోపాటు డివిజన్ పరిధిలో వినాయక విగ్రహాలు ఏర్పాటుకు కచ్చితంగా అనుమతులు తీసుకోవాలని నిజామాబాద్ డివిజన్ ఏసీపీ డీ.ఆనంద్‌కుమార్ తెలిపారు. నగరంతోపాటు డివిజన్ పరిధిలో వినాయక ఉత్సవాలకు సంబంధించి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నగరంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలన్నా తప్పనిసరి అనుమతి పొందాలని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మొద్దని 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.



ఆంధ్రజ్యోతి: గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సివుంటుంది?

ఏసీపీ: గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ఆయా ప్రాంతాలవారు సంబంధిత పోలీస్ స్టేషన్లలో దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకు సంబంధించిన ఫారాలను గణేష్ మండళ్ల నిర్వాహకులకు అందజేస్తున్నాం. ఏ స్థలంలో విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు? ఆ స్థలం ఎవరిది? ప్రయివేటుదా? ప్రభుత్వానిదా? ఇలా అనేక వివరాలు తెలియజేయాల్సి ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: ఇందుకు సంబంధించి ఎటువంటి అనుమతులు పొందాల్సివుంటుంది?

ఏసీపీ: గణేష్ విగ్రహాల ఏర్పాటు ప్రయివేటు స్థలంలో జరిగితే ఆ స్థలం వారితో నో అబ్జక్షన్ ఫారం, అదేవిధంగా అతని ఇంటి నుంచి కరెంట్ సరఫరా తీసుకున్నవారి అనుమతి పొందాలి. ఇతర స్థలాల్లో అయితే కరెంట్ కోసం అనుమతి పొందాలి. నిమజ్జనం జరిపే తేదీ, నిమజ్జనానికి తరలివెళ్లే రూట్ వివరాలు, మైక్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా కరెంట్ కనెక్షన్ తీసుకోవద్దు.

ఆంధ్రజ్యోతి: డివిజన్ పరిధిలో ఎన్ని విగ్రహాలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది?

ఏసీపీ: గతేడాది డివిజన్ పరిధిలో సుమారు మూడువేల విగ్రహాలు ఏర్పాటయ్యాయి. నగరంలో రెండువేల వరకు విగ్రహాలను ఏర్పాటుచేశారు. ఈ యేడాది కూడా సుమారుగా మూడువేల వరకు విగ్రహాలు ఏర్పాటయ్యే అవకాశముంది.

ఆంధ్రజ్యోతి: వినాయక ఉత్సవాల సందర్భంగా డివిజన్‌లో ఎలాంటి భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు?

ఏసీపీ: డివిజన్ పరిధిలో వినాయక ఉత్సవాలకు విస్తృతమైన ఏర్పాట్లుచేస్తున్నాం. కొన్ని ప్రాంతాల్లో తొమ్మిది రోజులు, నగరంలో పదకొండు రోజులపాటు ఉత్సవాలకు ఒక విధమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. నిమజ్జన సమయానికి జిల్లాతోపాటు ఇతర జిల్లాల పోలీసుల సేవలను కూడా వినియోగించుకోనున్నాం.

ఆంధ్రజ్యోతి: ఉత్సవాల సమయంలో ఎలాంటి బందోబస్తు ఏర్పాటుచేస్తున్నారు?

ఏసీపీ: వినాయక ఉత్సవాలు ఉన్నన్ని రోజులూ మొబైల్ పెట్రోలింగ్ తోపాటు మండపాల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. గణేష్ విగ్రహాల ఏర్పాటు వద్ద 24గంటలు మండపాల నిర్వాహకులు పర్యవేక్షణ ఉంచుకోవాలి. రాత్రి పూట విగ్రహాలవద్ద ఒకరు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: జిల్లా కేంద్రంలో సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతి ఉందా?

ఏసీపీ: జిల్లా కేంద్రంలో సభలు, సమావేశాలు ఎలాంటి రాజకీయ ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి లేదు. 500కు పైగా జనంతో కూడిన సభలకు ఏసీపీ అనుమతి, ఆపైన జనంతో సభలు, ఇతర కార్యక్రమాలకు సీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: ఉత్సవాల సందర్భంగా డీజేలకు అనుమతి ఉందా ?

ఏసీపీ: డీజేలకు ఎలాంటి అనుమతి లేదు. పరిమితమైన సౌండ్ వరకు అనుమతి అవసరం లేదు. పరిమితి దాటిఉంటే మాత్రం అనుమతి పొందాలి.

ఆంధ్రజ్యోతి: గణేష్ మండళ్ల నిర్వాహకులకు మీరిచ్చే సందేశం?

ఏసీపీ: సాధ్యమైనంతవరకు మట్టి విగ్రహాలు ఏర్పాటుచేయాలి. పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తితో కొలిస్తే దానికి సార్థకత ఉంటుంది. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మవద్దు ఏదైనా అనుమానం, ఇబ్బంది ఉంటే దగ్గరలోని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుగానీ, విచారణ కానీ చేసుకోవాలి.

- నిజామాబాద్ అర్బన్

పోస్టల్ సమ్మెతో నిలిచిన సేవలు

● పింఛన్ల పంపిణీకి వచ్చిన తంటా

● అయోమయంలో పింఛన్‌దారులు

బోధన్: పోస్టల్ శాఖ సమ్మె పింఛన్ల పంపిణీకి ఆటంకంగా మారింది. పోస్టల్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ ఈ నెల 16నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మె రోజురోజుకూ ఉధృతమవుతోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పోస్టల్‌శాఖ సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మెబాట పట్టారు. ఉద్యోగులు కార్యాలయంలో విధులను బహిష్కరించి సమ్మెలో భాగంగా కార్యాలయం ఎదుట బైఠాయిస్తున్నారు. పోస్టల్ ఉద్యోగుల సమ్మెతో అన్ని చోట్లా పోస్టాఫీసులకు తాళాలు పడ్డాయి. వారం రోజులుగా పోస్టల్ శాఖ సమ్మె కొనసాగుతుండటంతో ఎక్కడికక్కడ సేవలు నిలిచిపోయాయి. ప్రభుత్వం నెరవేర్చలేని హామీలను తాము కోరడం లేదని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చెబుతున్నప్పటికీ ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తూ సమ్మెబాట పట్టేలా చేశాయని పోస్టల్‌శాఖ ఉద్యోగులు వాపోతున్నారు. ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ సవరణను అమలుచేయాలని పోస్టల్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. జీడీఎస్‌లకు ఎనిమిది గంటల పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఢిల్లీ, మద్రాసు క్యాట్‌బెంచ్ తీర్పు మేరకు జీడీఎస్‌లకు పింఛన్ మంజూరుచేయాలని కోరుతున్నారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతంగా వేధింపులకు గురిచేస్తున్నారని, ఇలాంటి చర్యలను మానుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోస్టల్ ఉద్యోగుల సమ్మెతో ఎక్కడికక్కడ పోస్టల్ సేవలు నిలిచిపోవడంతో ఈ ప్రభావం పింఛన్ల పంపిణీపై వచ్చిపడింది. వృద్ధాప్య, వితంతు, బీడీ కార్మికులు, దివ్యాంగ పింఛన్లు పోస్టల్‌శాఖ ద్వారా పంపిణీ చేస్తుండటంతో సమ్మె కారణంగా వీటి పంపిణీకి అటంకాలు తలెత్తాయి. ఎక్కడికక్కడ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పోస్టల్ సిబ్బంది సమ్మెలో ఉండటంతో పింఛన్ల పంపిణీ వ్యవహారం రోజురోజుకూ గందరగోళంగా మారుతోంది. ఇప్పటికే పింఛన్‌దారులు ఈ వ్యవహారం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోస్టల్ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సేవలు పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాల్సివుంది. సమ్మె మరింత ఉధృతమైతే మున్ముందు పింఛన్‌దారులకు మరిన్ని కష్టాలు ఎదురై, వారి పరిస్థితి మరింత దుర్భరంగా మారే పరిస్థితి ఉంది.



బోధన్‌లో సమ్మె చేస్తున్న పోస్టల్ సిబ్బంది

ఇల్లు గడవడం కష్టంగా ఉంది



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అన్ని వేళలా సేవలందిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం తక్కువ వేతనాలు చెల్లిస్తుండడంతో మా ఇల్లు గడవడం కష్టంగా ఉంది. పిల్లల చదువులు, కుటుంబ పోషణ ఈ కాలంలో ఇల్లు గడవడం భారంగా మారింది. దీంతో అప్పు తెచ్చి మరీ మా పిల్లలను చదివించుకుంటున్నాం. వెంటనే కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలి.

- కర్రోల్ల నారాయణ, పీబీఎం, రాణంపల్లి

పని ఎక్కువ.. జీతం తక్కువ..



ప్రజలకు 24 గంటలు సేవలందిస్తూ మా పనులను సైతం మానుకుని తపాలా పత్రాలను ఇంటింటికీ పంచుతున్నాం. అలాగే ఉపాధి హామీ, పింఛన్లు వంటి పనులను చేస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. వేతనం సరిపడక అప్పులు తెచ్చి ఇల్లు గడపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వెంటనే కేంద్రప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

-షేక్.షంషీర్అహ్మద్, జీడీఎస్ఎండీ, రుద్రూరు

ఉద్యమ బాటలో ఉపాధ్యాయులు

● సీపీఎస్‌ను రద్దుచేయాలని జిల్లావ్యాప్తంగా ఆందోళనలు

● సెప్టెంబరు 1న సామూహిక సెలవుకు పిలుపు

నిజామాబాద్ అర్బన్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమబాట పట్టారు. పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని కోరుతూ సెప్టెంబరు ఒకటో తేదీన జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోంది. మార్చి రెండో తేదీన ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సైతం ధర్నాలు నిర్వహించారు. 1975 వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ విధానం అమలులోలేదు. అనేక ఉద్యమాల ఫలితంగా 1980 నుంచి పెన్షన్ విధానం వచ్చింది. అదే విధానాన్ని ప్రస్తుతం అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు సామాజిక భద్రత ఉండడం లేదని, 50 సంవత్సరాలు ఉద్యోగాలు చేసి పదవీ విరమణ పొందిన వారికి ఈ సీపీఎస్ విధానం కారణంగా ఎలాంటి ప్రయోజనాలు ఉండవని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి. సీపీఎస్ విధానం కారణంగా 50 శాతం స్టాక్ మార్కెట్‌లో పెట్టడంతో కలిగే ప్రయోజనం గాలిలో దీపంలా ఉంటుందని వారు ఆరోపిస్తున్నారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల జీవితాలతో అటలాడుకుంటుందని ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 1980 పెన్షన్ విధానాన్నే అందరికీ అమలు చేయాలని, ఐదేళ్లు పదవిలోనుండే ఎంపీ, ఎమ్మెల్యేలకు జీవితకాలం పెన్షన్ అందజేస్తున్న విధానంలాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పింఛన్ అందజేయాలని వారు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసి, సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరాలని, లేకుంటే రానున్న రోజుల్లో ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు చెబుతున్నారు. సీపీఎస్ విధానం అమలులోకి వచ్చిన తరువాత వెయ్యిమంది పదవీ విరమణ చేసినా వారికి ఇంతవరకూ పెన్షన్ రావడంలేదని, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానమే అమలులో ఉందని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి. పాత పెన్షన్ విధానం అమలు చేసేవరకు ఉద్యమం కొనసాగిస్తామని వారు చెబుతున్నారు.

ఆధ్యాత్మికం


దేవాలయాలకు ఎలా వెళ్లాలి ?

బాన్సువాడ: ఆలయాలను సందర్శించుకుంటే సుఖ సంతోషాలు చేకూరుతాయి. అలాంటి దేవాలయానికి వెళ్లేవారు ఏ పద్ధతులు పాటించాలంటే.. మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించాలి. జీన్స్, టీషర్టు వంటి ఆధునిక వస్త్రాలను ధరించరాదు. పురుషులైతే పంచె, కండువాగానీ, కుర్తా పైజామా గానీ ధరించాలి. నుదుట కుంకుమ బొట్టును పెట్టుకోవాలి. ప్రత్యేకించి శుక్రవారం అమ్మవారిని దర్శించుకునే మహిళలు పసుపు, తెలుపు, ఎరుపు రంగు పూలను అమ్మవారికి సమర్పిస్తే సర్వ సుఖ సంతోషాలు చేకూరతాయి. బాధలన్నీ తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

లీడర్ వాయిస్

పాత పెన్షన్ విధానం కొనసాగించేవరకు పోరాటం

ఆర్మూర్ అర్బన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం కొనసాగించే వరకు పీఆర్టీయూ నిర్విరామ కృషిచేస్తోంది. సీపీఎస్ విధానం రద్దుచేయాలని సెప్టెంబరు ఒకటో తేదీన తలపెట్టిన సామూహిక సెలవుకు పీఆర్టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పీఆర్టీయూ గతంలో ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను సాధించింది. ఇందుకు అనుగుణంగా ఉపాధ్యాయులకు డిప్యూటీ డీఈవో, జేఎల్ఎం, ఎంఈవో, డైట్ అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించాలని కోరుతూ పీఆర్టీయూ పోరాడుతుంది. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేవరకు పీఆర్టీయూ నిర్విరామ కృషిచేస్తుంది.



- పీవీ.నరసింహారావ్, పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

●ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న సుద్దులం వాసులు



జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు వీరే..

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దులం గ్రామానికి చెందిన ఏడుగురు వాలీబాల్ క్రీడాకారులు జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలోని వరంగల్ జిల్లాలో ఈ నెల 13 నుంచి 14 వరకు జరిగిన క్రీడాపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. బెంగుళూరులో ఈనెల 25 నుంచి 27 వరకు జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఆర్థిక స్థోమత లేక దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఎంపికైన క్రీడాకారుల్లో కెప్టెన్ ప్రవీణ్, వినోద్, రూపేష్, సుజన్, అరుణ్‌గౌడ్, జోసఫ్, ప్రమోద్‌లు ఉన్నారు. సహాయం చేసే దాతలు సెల్ నెంబర్ 9133199794, 8374026607 నెంబర్లకు సంప్రదించి తోచిన సహాయాన్ని అందించాలని క్రీడాకారులు కోరుతున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన తామంతా క్రీడల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికై బెంగుళూరుకు వెళ్లేందుకు రవాణా ఖర్చులు లేక సతమతమవుతున్నామని వాపోయారు. బీజేపీ నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి గడ్డం ఆనంద్‌రెడ్డి తనకు తోచిన సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

డిచ్‌పల్లి: మండలంలోని దూస్‌గాం గ్రామానికి చెందిన రాయనడిపి గంగారాం (52)అనే రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. గంగారాం గతంలో రెండు బోర్లు, ఇటీవల మరో బోరు వేసినా చుక్కనీరు రాలేదు. దీంతో బోరుబావుల తవ్వకానికి చేసిన అప్పు తీర్చే మార్గం లేక మనస్తాపం చెందిన గంగారం మంగళవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి తన వ్యవసాయ పొలంలోని మామిడి చెట్టుకు ఉరివేసుకొని బలవన్మరణానికి ఒడిగట్టాడు. విషయం తెలుసుకున్న డిచ్‌పల్లి పోలీసులు శవ పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గంగారానికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

'రేపటిలోగా పరీక్ష ఫీజు చెల్లించాలి'

నిజామాబాద్ అర్బన్: జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలు గురువారంలోగా ఉమ్మడి పరీక్షల విభాగం పరీక్ష రుసుము చెల్లించాలని డీఈవో నాంపల్లి రాజేష్ ఒక ప్రక టనలో తెలిపారు. పరీక్ష రుసుము చెల్లించి డీఈవో డాట్ నిజామాబాద్ వెబ్‌సైట్‌లో విద్యా ర్థుల వివరాలు, పరీక్ష రుసుము డీడీ వివరాలు పొందుపర్చాలన్నారు. ఆన్‌లైన్‌లో పొందుపరిచిన వివరాల కాపీని రేపటిలోగా డీఈవో కార్యాలయంలో అందజేయాలన్నారు. సమ్మెటీవ్ పరీక్షా ప్రశ్నపత్రాలు డీసీఈబీ నుంచి పొందాలని ఆయన కోరారు.

ఓపెన్ ప్రవేశాలకు 30వ తేదీ చివరి గడువు..

ఓపెన్‌స్కూల్ ద్వారా ఎస్సెస్సీ, ఇంటర్ ప్రవేశాలకు ఎలాంటి అపరాద రుసుము లేకుండా ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని న్యూ కాకతీయ ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ బసంతి ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ ఎస్సెస్సీ, ఇంటర్‌లాగే ఈ కోర్సు కూడా పోటీ పరీక్షలకు, ఉద్యోగాలకు ఉపయోగపడుతుందన్నారు. అడ్మిషన్ ఫీజు రూ. 1300లతో పాటు సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రాలతో నగరంలోని పద్మానగర్‌లో గల ఓపెన్ స్కూల్ కార్యాలయంలో లేదా 7396538600 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

నడిరోడ్డుపై ఆడశిశువు మృతదేహం



వర్నిలోని మార్కెట్ రోడ్డులో లభ్యమైన ఆడశిశువు మృతదేహం

వర్ని: మండల కేంద్రంలో మంగళవారం దారుణం చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన ఆడశిశువు మృతదేహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు మార్కెట్ ప్రాంతంలో నడిరోడ్డుపై వదిలివెళ్లిపోయారు. 9నెలలు నిండకుండా పుట్టిన శిశువును రోడ్డుపై శవంగా కనిపించడంతో స్థానికులు కన్నీళ్లపర్యంతమయ్యారు. రోడ్డుపై శిశువు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై అంజయ్య ఘటన స్థలానికి చేరుకుని శిశువు మృతదేహానికి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వివాహేతర సంబంధం కారణంగానే ప్రసవించిన శిశువును గుర్తు తెలియని మహిళ రోడ్డుపై పడేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా మండల కేంద్రంలో అపరిచిత మహిళలు, యాచకులు కొంతకాలంగా సంచరిస్తుండటం, బస్టాండ్, గ్రంథాలయం పరిసరాల్లో నిత్యం పోకిరిల ప్రేమ కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కన్నబిడ్డపై మమకారం లేకుండా ఓ కసాయితల్లి తనకు జన్మించిన బిడ్డ బతికిందో, చచ్చిందో తెలియకుండానే వీధి కుక్కలు ఈడ్చుకుపోయే రీతిలో పసిగుడ్డును నడిరోడ్డుపై పారేయడం పట్ల స్థానికులు శాపనార్థాలు పెడుతూ కంటతడి పెట్టారు.

చెరువులో పడి యువకుడి మృతి



చెరువులో పడి మృతి చెందిన రవి

కోటగిరి: మండలంలోని ఎత్తొండ గ్రామపంచాయతీ పరిధిలోని వల్లభాపూర్ గ్రామచెరువులో మంగళవారం చేపలు పట్టేందుకు వెళ్లిన యువకుడు మృత్యువాతపడ్డాడు. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన రవి(23), సురేష్, గంగారాం అనే ముగ్గురు యువకులు చేపలు పట్టేందుకు వెళ్లారు. గంగారాం గట్టుపైనే ఉండగా రవి, సురేష్‌లు చెరువులోకి దిగారు. రవికి ఈత రాకపోవడంతో నీటమునిగి మృతి చెందాడు. ఈ విషయాన్ని కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. రవి మృతదేహాన్ని ఈతగాళ్ల సాయంతో వెలికి తీశారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తండ్రి లస్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై హన్మాండ్లు తెలిపారు.

చేపల దొంగతనానికి యత్నం

రుద్రూరు: మండలంలోని అంబం(ఆర్)గ్రామ కాడిచెరువులో సోమవారం రాత్రి చేపల దొంగలు పడ్డారు. విషయం తెలుసుకున్న బోయిసంఘం వారు దొంగలను పట్టుకునేందుకు చెరువు కట్టపైకి వెళ్లారు. బోయిసంఘం వారు వెంబడించడం గమనించిన దొంగలు చేపలు విడిచిపెట్టి పరారయ్యారు. దాదాపు మూడువందల కిలోల చేపలను బోయిసంఘం వారు స్వాదీనం చేసుకున్నారు. ఇలా తమకు తెలియకుండా కొంతమంది గుర్తు తెలియని దొంగలు రోజు చేపలు దొంగిలిస్తున్నారని దీంతో తమకు పెద్దమొత్తంలో నష్టం జరుగుతుందని బోయికులస్థులు వాపోతున్నారు.


జిల్లా వాసికి తెలంగాణ రత్న అవార్డు



ప్రేమ్‌లాల్

నిజామాబాద్ కల్చరల్ : అర్పిత సాహిత్య సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర స్థాయిలో అందించే ప్రతిష్టాత్మకమైన అవార్డు జిల్లావాసి అయిన కవి, రచయిత ప్రేమ్‌లాల్‌ను వరించింది. సంస్థ అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఈమేరకు రచయిత ప్రేమ్‌లాల్ ఎంపికైనట్లు అక్టోబరు 30న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణంలో జరిగే వార్షికోత్సవంలో ఈ పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు.

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,067.40	90.31	24.227	41,340	500
నిజాంసాగర్	1,405.00	1,383.50	17.5	2.056	1049	179

కేంద్ర గ్రామీణాభివృద్ధి పథకానికి ఎడపల్లి ఎంపిక

ఎడపల్లి: కేంద్ర గ్రామీణాభివృద్ధి పథకానికి (రూర్బన్) జిల్లాలోని ఎడపల్లి మండలాన్ని ఎంపిక చేసినట్లు స్థానిక జడ్పీటీసీ బిళ్లసరోజిని, ఎంపీపీ రజితాయాదవ్ తెలిపారు. ఈ పథకం ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో వందకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను కేంద్రప్రభుత్వం చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ పథకానికి మండలాన్ని ఎంపిక చేసినందుకు కేంద్రమంత్రి దత్తాత్రేయ, వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ కవిత, స్థానిక ఎమ్మెల్యే షకీల్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,250
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,850
వెండి	10 గ్రాములకు	రూ. 425

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : ఆనందోబ్రహ్మ - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఆనందో బ్రహ్మ- 11.00, 7.30.
జయ జానకీ నాయక - 4.30
నేనే రాజు నేనే మంత్రి -1.30, 10.15.
స్క్రీన్ 2 - జయ జానకీ నాయక - 10.40, 07.20
ఆనందో బ్రహ్మ - 01.25
ఫిదా - 04.20.
టాయిలెట్ (హిందీ) - 10.20
స్క్రీన్ 3 - నేనే రాజు-నేనేమంత్రి -10.40, 7.15.
లై - 1.30, 10.10
పార్టిటెన్ 1947 (హిందీ)- 4.20

- నిజామాబాద్ అర్బన్

హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఇంటర్వ్యూ

25లోపు విద్యార్థులందరికీ యూనిఫాంల అందజేత



రాజగంగారెడ్డి,
మండల విద్యాధికారి మాక్లూర్

ఆంధ్రజ్యోతి:విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా యూనిఫాంలను ఏఏ తరగతులకు పంపిణీ చేస్తుంది?

ఎంఈవో:ప్రభుత్వం ఉచిత యూనిఫాంలను 1వ తరగతి నుంచి 8వతరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తుంది.

ఆంధ్రజ్యోతి: మొత్తం ఎంత మంది విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేస్తున్నారు?

ఎంఈవో:మండలంలోని 1414 బాలురులకు, 1414 బాలికలకు యూనిఫాంలను అందజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం ఎంతమేర యూనిఫాంలను పంపిణీ చేశారు?

ఎంఈవో: ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున 80 శాతం మేర పంపిణీ చేశాం.

ఆంధ్రజ్యోతి:పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ ఎలా జరుగుతుంది?

ఎంఈవో:పుస్తకాల పంపిణీ 6వ తరగతి ఇంగ్లీష్ మీడియం సైన్స్, సోషల్, మ్యాథ్స్, ఉర్దూమీడియంలో భౌతిక, రసాయన శాస్త్రం తప్ప మిగతా అన్ని క్లాసుల వారికి పుస్తకాలను పంపిణీ చేశాం.

ఆంధ్రజ్యోతి:త్రీఆర్ కార్యక్రమం ఎలా సాగుతుంది?

ఎంఈవో: త్రీఆర్ అనగా తెలుగు, గణిత, ఇంగ్లీష్‌లలో వెనుకబడిన విద్యార్థులను అభివృద్ధి పర్చుటకు శిక్షణ కార్యక్రమాలను నడుస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి:ఏఏ తరగతులకు త్రీఆర్ కార్యక్రమంలో శిక్షణ ఇస్తున్నారు?

ఎంఈవో:మూడో తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం నుంచి శిక్షణ ఇస్తున్నాం.

- మాక్లూర్

లెన్స్ స్టోరీ

రోడ్డు పక్కన దుర్గంధం



మాక్లూర్:మండలంలోని మామిడిపల్లి గ్రామంలో రోడ్డు పక్కనే చెత్తా చెదారం వేయడంతో దుర్గంధం ఏర్పడింది. దీంతో అక్కడ దోమలు చేరి ప్రజలు అనారోగ్యబారిన పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే చెత్తను తొలగించాలి.

-మాక్లూర్

మాక్లూర్ పాఠశాలలో మౌలిక వసతులు కరువు

జర దేఖో!!



శిథిలావస్థకు చేరిన మాక్లూర్ పాఠశాల



పాఠశాల పైకప్పు రేకులు పగిలిన దృశ్యం



గడ్డితో నిండిన పాఠశాల

- చినుకు పడితే ఇంటిదారి పట్టాల్సిందే
- ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు

మాక్లూర్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని సీఎం కేసీఆర్ ఒక పక్క చెబుతున్నా ఇక్కడ మాత్రం మౌలిక వసతులు కరువయ్యాయి. కనీసం కూర్చోవడానికి వీలులేకుండా ఎప్పుడు కూలుతుందో తెలియక విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకొని రేకులు కూడా పగిలిపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే చాలు విద్యార్థులు ఇంటిదారి పట్టాల్సిన దుస్థితి నెలకొందని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని మాక్లూర్ ఉన్నత పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇట్టి పాఠశాల పైకప్పు సిమెంట్ రేకులు కాగా అవి పగిలిపోయాయి. ఎండాకాలం వచ్చిందంటే ఎండ, వర్షకాలం వచ్చిందంటే వర్షం పడటంతో విద్యార్థులు క్లాసులకు గుడ్‌బై చెప్పే పరిస్థితి ఏర్పడింది. పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 354 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం క్లాసులకు గాను 10 రూములు అవసరం అవుతాయి. అంతేకాకుండా హెడ్‌మాస్టర్ రూం, స్టాఫ్‌రూం, స్టోర్ రూములతో కలిపి మొత్తం 13 రూములు కావాల్సి ఉండగా కేవలం 10 రూములు మాత్రమే ఉండి అవికూడా శిథిలావస్థకు చేరుకుంది. అట్టి రూంల్లో కిటికీలు ఊడిపోయి తలుపులు, రేకులు పగిలిపోయి చెత్తా చెదారంతో నిండి ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అలాగే ఇట్టి పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రం ఉంది. ఒకవేళ పరీక్షల సమయంలో అకాల వర్షం కురిస్తే ఇక అంతే సంగతి. అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్త కుటుంబం పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చిన అది ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలను తొలగించి నూతన పాఠశాల భవనం నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు..



మాక్లూర్ ఉన్నత పాఠశాల గత కొన్నేళ్ల క్రితం నిర్మించడంతో అది పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా ఎప్పుడు కూలుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలి.

- తిరుమల నర్సాగౌడ్, ఎస్‌ఎంసీ, చైర్మన్

బోర్గాం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా నరేందర్‌గౌడ్

మాక్లూర్: మండలంలోని బోర్గాం (కె) గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడుగా గుగ్గిలం నరేందర్‌గౌడ్‌ను మం గళవారం గ్రా మస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా నర్సయ్య, కోశాధికారిగా గంగాధర్, సభ్యులుగా బంగారు నర్సయ్య, గూండ్ల ఎర్రన్న, కుమ్మరి నర్సయ్యలను ఎన్నుకున్నారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా తనను నాలుగో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలపారు.

అరికెల జన్మదిన వేడుకల్లో నందిపేట నాయకులు

నందిపేట: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు మంగళవారం నిజామాబాద్‌లోని టీడీపీ జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి దేగాం యాదాగౌడ్, రాష్ట్ర కార్యదర్శి జ్యోతి నారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దంతాల ఆనంద్, పృథ్వీ రాజ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సెక్టోరియల్ అధికారి

ఏర్గట్ల: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆర్‌విఎమ్ సెక్టోరియల్ అధికారిణి స్వర్ణలత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ భాస్కర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోలను వ్యవసాయ శాఖలో విలీనం చేయొద్దని ఆర్డీవోకు వినతి



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న వీఆర్వో సంఘ నాయకులు

ఆర్మూర్‌రూరల్: గ్రామ రెవెన్యూ వ్యవస్థను వ్యవసాయ శాఖలో వీలినం చేయాలని ప్రభుత్వం చర్యలను నిరసిస్తూ తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తమ ఆలోచనను విరమించుకోవాలని వీఆర్వోలు, వీఆర్ఏలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ట్రెసా జిల్లా అధ్యక్షుడు సూర్యప్రకాశ్, అసోసియేట్ అధ్యక్షుడిగా థామస్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ రావు, వీఆర్ఏల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భూపతి ప్రభు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ వ్యవస్థను వ్యవసాయ శాఖలో విలీనం చేయాలనే అలోచనను విరమించుకుని రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్వో, వీఆర్ఏలు గ్రామస్థాయిలో 67 రకాలు విధులు బాధ్యతలు నిర్వర్థిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ భూములు, ఆస్తుల పరిరక్షణ , పంట నష్టం, అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టినా ఎస్‌కెఎస్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ , షాదీముబారక్, ఆసర పింఛన్లు, ఆహర భద్రతా కార్డుల పంపిణీ, ఒంటరి మహిళల పింఛన్లు, గొర్రెల పంపిణీ లబ్ధిదారుల ఎంపిక తదితర పథకాలను అమలు చేయడంలో రెవెన్యూ సహాయకారుల వ్యవసాయ శాఖలో విలీనం చేసే ఆలోచనలను విరమించుకోవాలని కోరుతూ ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో , రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్, జిల్లా నాయకులు వేణుగౌడ్, సురేందర్‌రెడ్డి, జి. రాజేశ్వర్ , ప్రకాశ్, భూమేశ్వర్, ఆనంద్, రమేష్, మండల శాఖ అధ్యక్షుడు ప్రభాకర్, ఆర్మూర్ డివిజన్‌లోని వివిధ గ్రామాల వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానం రద్దు కోసం ఉద్యమించాలి'

ఏర్గట్ల: సీపీఎస్ విధానం రద్దు కొరకు ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు ఉద్యమించాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి శంతన్ కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పి శంతన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంతో పాటు మోర్తాడ్ మండలంలో వివిధ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్ష ఇరవై వేల మంది ఉపాధ్యాయ కుటుంబాల భద్రతను ఆగమ్యగోచరం చేస్తూ ఆందోళనకు గురి చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని దీని వల్ల తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, పెన్షన్ ఉద్యోగుల హక్కు అని, ఎవరి దయాదాక్షిణ్యాలతో వేసే బిక్షకాదని, సీపీఎస్ రద్దు అయ్యేంత వరకు పోరాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రాజన్న, రాష్ట్ర కౌన్సిలర్ పి దాస్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఓమాజీ, టీచర్లు పాల్గొన్నారు.

వేల్పూర్ : మండలంలోని అంక్సాపూర్ కాంప్లెక్స్ పరిధిలో పాఠశాల ఉపాధ్యాయులు మండళవారం పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీవి నర్సింహరావు, ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దుకై సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవు పెట్టుతున్నట్లు స్థానిక హెచ్‌ఎం వనజరెడ్డి కి సెలవు పత్రాన్ని అందజేశారు.

ఉత్సాహంగా స్వాగత సందడి



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

ఆర్మూర్ అర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్యూకేషన్) జూనియర్ విద్యార్థుల స్వాగత కార్యక్రమం ఆర్మూర్‌లోని తాజ్ ఫంక్షన్ హాల్‌లో ఉత్సాహంగా సాగింది. ఇంటర్ ద్వితీయన సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆట, పాట సాంస్కృతిక ప్రదర్శనలతో ఘనంగా స్వాగతం పలికారు. పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కాంట్రాక్ట్ అధ్యాపకులు లక్ష్మణ్ ఐదు వెయ్యిల నగదు అందజేశారు. ఈ కార్యక్రమలో ప్రిన్సిపాల్ ఎల్ రఘురాజ్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ పీహెచ్‌సీలో అమ్మఒడి కార్యక్రమం

వేల్పూర్:వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ అశోక్ గర్భిణులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను అందజేశారు. గర్భిణులకు బరువు, రక్త, బీపీ, షుగర్ వంటి పరీక్షలతో పాటు గర్భంలో బిడ్డ ఎదుగుదల తీరుపై పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ప్రభాకర్, నిరీక్షణ, వేణు, ధర్మపురి, బాబురావు, ఆరోగ్య కార్యకర్తలు , ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో ఫ్యాన్ వితరణ

ఆర్మూర్ అర్బన్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణం ఆరుందతినగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఫ్యాన్‌లను అందజేశారు. లయన్స్ అధ్యక్షుడు గడ్డం గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల రాజు చేతుల మీదుగా హెచ్‌ఎం పురుషోత్తంకు అందజేశారు. లయన్స్ ఆద్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఫ్యాన్‌లను అందజేయడం అభినందనీ యమని హెచ్‌ఎం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కోశాధికారి నీరజ్ కుమార్, నివేదన్, చేపూర్ గణేష్, బాలాజీరా

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

మోర్తాడ్: ఉద్యోగ ఉపాద్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విదానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్దరించాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శంతన్ డిమాండ్ చేశారు. మంగళవారం మోర్తాడ్, పాలెం, తొర్తి పాఠశాలలో రద్దు కొరకు పోస్టర్లను ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ ఒకటిన పెన్షన్ విద్రోహ దినాన్ని పాటించాలని కోరారు. జిల్లా కేంద్రంలో ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ఉద్యమంలో ఎక్కువ సంఖ్యలో ఉపాద్యాయులు పాల్గొనాలని అన్నారు. ట్రాక్టర్‌లో లక్ష 20 వేల మంది ఉపాద్యాయ ఉద్యమ కుటుంబాలు భద్రతకు ముప్పు ఏర్పడిందన్నారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని ఎవరి దయదాక్షిన్యాలతో వేసే బిక్ష కాదని సీపీఎస్ రద్దు అయ్యేంత వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఆర్. రాజన్న, రాష్ట్ర కౌన్సిల్ రాజేశ్, ఉపాద్యాయులు ఓమాజీ, రాజేందర్, సుదర్శన్, వాసుదేవరావ్, స్వరూప రాణి , ఉపాద్యాయులు పాల్గొన్నారు.

ముప్కాల్, కిసాన్‌నగర్‌లో అన్నదానం

బాల్కొండ: ఎడ్ల పొల అమావాస్య పురస్కరించుకుని బాల్కొండ, ముప్కాల్ మండలాల్లో గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతియేట ఎడ్ల పోల అమావాస్య మరుసటి రోజు అన్నదాన కార్యక్రమాలు చేపడుతామని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో స్థానిక హనుమాన్ ఆలయంలో ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ముప్కాల్ మండల కేంద్రంలో గ్రామాభివృద్ది కమిటీ, గురడి రెడ్డి సంఘం ఆద్వర్యంలో వేరు వేరుగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్యానికి దూరంగా హరితహారం

ఆర్మూర్ : రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టగా, ఆర్మూర్ పట్టణంలో మాత్రం నీరు గారుస్తున్నారు. అన్ని గ్రామాల్లో , పట్టణాల్లో ఎన్నో కొన్ని మొక్కలు నాటినప్పటికీ ఆర్మూర్ పట్టణంలో మాత్రం చెప్పుకోదగిన స్థాయిలో మొక్కలు నాటలేదు. మొక్కలు నాటడంలో హడావిడి, ఆర్భాటం చేసి, ఆ తర్వాత మరిచి పోయారు. పట్టణంలో మంత్రులు ఈటెల రాజేందర్; జోగురామన్న, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చే మొక్కలు నాటించారు. ఆ తర్వాత నాటించడంలో అంతగా శ్రద్ధ చూపడం లేదు. వర్షాలు కురువనందున మొన్నటి వరకు నాటనప్పటికీ, వర్షాలు కురిసిన తర్వాత కూడా మొక్కలు నాటడం లేదు. మొక్కల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం ఇదివరకే ఉన్నతాధికారులు సంజాయిషీలు కోరారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారుల తీరు మారలేదు. పట్టణంలో లక్షా 50 వేల మొక్కలు నాటడం లక్ష్యం కాగా, ఇందులో సగం కూడా నాటలేదు. కొన్ని మొక్కలు మున్సిపల్ ఆవరణలో ఉండగా, మరికొన్ని నర్సరీలోనే ఉన్నాయి. ట్రీ గార్డులు కూడా మున్సిపాలిటీ లో మూలుగుతున్నాయి. ఇకనూనా మొక్కలు నాటడంపై శ్రద్ధ చూపాల్సిన అవసరముంది.



ఆర్మూర్‌లో నాటకుండా వదిలేసిన మొక్కలు

'గణేష్ ఉత్సవాల్లో సమైఖ్యతను నిరూపించుకోవాలి'

ఆర్మూర్ అర్బన్ : గణేష్ ఉత్సవాలను ప్రతి ఒక్కరు శాంతి సామరస్యంతో జరుపుకోవాలని ఏసీపి శివకుమార్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పోలీస్‌ల ఆధ్వర్యంలో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గణేష్, బక్రీద్ పండుగలు ఒకే సారి వస్తున్నందున శాంతియుతంగా జరుపుకునేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. గణేష్ మండపాల వారు పోలీస్ స్టేషన్‌లో పేరు తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే వాడాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ రాజేందర్ కుమార్, ఎస్‌హెచ్‌వో సీతారాం, ఎస్సైలు సంతోష్ కుమార్, యాకూబ్, ఎలక్ట్రికల్ డీఈ సాలియానాయక్, కుల సంఘాలు , యువజన సంఘాలు సభ్యులు , ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

బాల్కొండ: రాబోయే గణేష్ ఉత్సవాల్లో హిందూ సమైఖ్యతను చాటి చెప్పే దిశగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఆర్మూర్ రూరల్ సీఐ నరసింహా స్వామి అన్నారు. మంగళవారం బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో గణేష్ మండప నిర్వాహకులు, యువకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కుల, మత, రాజకీయ తేడాలు లేకుండా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఉత్సవ నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులకు గణేష్ నిర్వాహకులు సహకరించాలని పేర్కొన్నారు. గణేష్ మండపాల వద్ద కేవలం భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, డీజేలకు అనుమతి లేదని మండప నిర్వాహకులకు బాల్కొండ ఎస్సై తేల్చి చెప్పారు. గణేష్ మండప నిర్వాహకులు ఎలాంటి నిబంధనలు పాటించాలి, మండపాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి,ఉత్సవాల కోసం ఎలాంటి అనుమతులు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అర్గుల రాధచిన్నయ్య, సర్పంచ్ తౌటు గంగా. దర్, తహసీల్దార్ పండరినాథ్, ట్రాన్స్‌కో ఏఈ బాల్‌రాజ్, ఎంపీటీసీలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

'జీఎస్‌టీకి రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదు'

ఆర్మూర్ : జీఎస్‌టీకి రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదని ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మామిడిపల్లి లోని నిమ్మల గార్డెన్‌లో జీఎస్‌టీపై జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మిషన్ భగీరథ , మిషన్ కాకతీయ వంటి అభివృద్ధి పథకాలకు 18 శాతం పన్ను విధించడం వల్ల అభివృద్ది కి ఆటంకం ఏర్పడే ప్రమాదమున్నందున, పన్ను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒకే దేశం, ఒకే పన్నువల్ల దేశానికి లాభం చేకూరుతుందని, పన్ను ఎగ్గొట్టే వారి ఆటలు సాగబోవన్నారు. జీఎస్‌టీ మీద వ్యాపారులు అవగాహన కలిగి ఉండాలని, ఇలాంటి సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. వాణిజ్య పన్నుల అధికారి రమేష్ రిజిస్ట్రేషన్ , పన్నురేట్లు, జరిమానాల గురించి వివరించారు. వ్యాపారుల సందేహాలను నివృత్తి చేశారు. విశిష్ట అతిథిగా హాజరైన మైనంపాటి ప్రవీణ్ కుమార్ జీఎస్‌టీ గురించి , ఇన్వాయిస్ తయారీ రిటర్న్ దాఖలు గురించి వివరించారు. చార్టడ్ అకౌంటేండ్ ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా వ్యాపారులు సౌలభ్యమైన సాఫ్ట్‌వేర్ రూపొందించుకుని నిర్ణీత వ్యవధిలో పన్ను రిటర్నేలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రాజశేఖర్, శ్రీరంగ్‌హెడా, విజయ్‌కుమార్, సంజయ్‌సింగ్ బబ్లు, ఆశన్నగారి రాజేశ్వర్ రెడ్డి, పోలమధుకర్, కొక్కుల రమాకాంత్, పండిత్ ప్రేమ్, సుకంరి రంగన్న, కాంతి గంగారెడ్డి, కలిగోట గంగాధర్, కొంగి సందశివ్, కొక్కుల విద్యాసాగర్, శ్రీపాద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మీజిల్స్, రూబెల్లా టీకా కార్యక్రమం

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. పెర్కిట్‌లోని కాంతి హైస్కూల్‌లో టీకాలు వేయించుకున్న విద్యార్థులకు సర్పంచ్ లక్కారం విజయలక్ష్మీ ధ్రువీకణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి, డైరెక్టర్లు నిఖిత, ప్రవీణ్‌రెడ్డి, ఆరోగ్యపర్యవేక్షకుడు శంకర్, నారాయణ, ఆరోగ్య కార్యకర్తలు శ్యామల, సుజాత, అంగన్‌వాడి టీచర్లు తార, గంగామణి, పాల్గొన్నారు. మాడల్ స్కూల్‌లో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇవో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న సర్పంచ్

మాక్లూర్: మండలంలోని వల్లభాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మం గళవారం మండల వైద్యాధికారి డాక్టర్ సంజీవ్‌రెడ్డి విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా టీకాలు వేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలు తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య పిల్లలు తప్పక టీకాలు వేసుకో వాలని సూచించారు.కార్యక్రమంలో హెచ్‌ఎంఆశవర్కర్లు ఉన్నారు.

నంది పేట: మండలంలోని ఉమ్మెడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ఆరోగ్య సిబ్బంది మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రామడ పోశెట్టి, ఎంపిటీసీ సభ్యులు దూడ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్బంగా 76 మంది విద్యార్థులకు టీకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఏఎన్‌ఎంలు దమయంతి, శైలజ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు తదితరులు ఉన్నారు.

గ్రామ విత్తనోత్పత్తి కార్యక్రమంలో రైతులకు శిక్షణ

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో మంగళవారం గ్రామ విత్తనోత్పత్తి కార్యక్రమంలో రైతులకు శిక్షణా ఇచ్చారు. 2017 సంవత్సరంలో ఖరీఫ్ లో 50 శాతం సబ్సిడీపై గ్రామ విత్తన ఉత్పత్తి పథకంలో రైతులకు సోయాబీన్ విత్తనాలను అందజేశారు. ఇందులో భాగంగా రైతు శిక్షణ, వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. సోయాబిన్ పంటలో విత్తన శుద్ధి, లద్దె పురుగుల నివారణ, పాటించ వలసిన యాజమాన్య పద్దతులు, ఎరువుల వినియోగం బెరకుల గుర్తింపు వాటి తొలగింపు , నీటి యాజమాన్యం తదితర అంశాలపై ఏడీఏ రామారావ్ నాయక్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి. గోపి, ఎంపీటీసీలు కేసీ ముత్తెన్న, సాయన్న, ఉప సర్పంచ్‌చైర్మన్ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పూర్వవిద్యార్థుల బూట్ల పంపిణీ

మాక్లూర్: మండలంలోని గుత్ప ఉన్నత పాఠశాలలో మంగళవారం 2004, 2005 సంవత్సరానికి చెందిన పూర్వవిద్యార్థులు హరీష్, సాయి, ముఖేష్‌లు బూట్ల పంపిణీ చేశారు. ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు విద్యను అభ్యసించే 250 మంది విద్యార్థులకు సాక్స్‌లు, బూట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజ్‌గంగారెడ్డి, సర్పంచ్ లక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్లు చిన్నారెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శారదతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష

ఆర్మూర్ అర్బన్ : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఆర్మూర్‌లోని ఆర్టీసీ డిపో ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సామూహిక నిరహర దీక్షను ప్రారంభించారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరాహార దీక్షను డిపో అధ్యక్ష కార్యదర్శులు రవిచందర్ ,అర్గుల్ రమేష్ ప్రారంభించారు. వేతన సవరణను వెంటనే అమలు చేయాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సుదర్శన్, మల్కన్న, శ్రీనివాస్, లక్ష్మణ్, ఎంఆర్‌జీ రాము దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అహ్మద్ , ప్రసాద్, కార్యదర్శి బదాం సతీష్, శ్రీనివాస్, నరహరి పాల్గొన్నారు.

7వ రోజుకు చేరిన తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

నంది పేట: నందిపేట మండల కేంద్రంలోని పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె కొనసాగుతోంది. మంగళవారం 7వ రోజుకు చేరుకుంది. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహ జీడీఎస్ కమిటీ రిపోర్టు వెంటనే అమలు చేయాలని, జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి సివిల్ సర్వేంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ గౌడ్, సభ్యులు,సాగర్, గంగాకిషన్, మోహన్, మౌజం అలీ, మండలంలోని బీపీఎంలె, జీడీఎస్‌ఎంలు, ఎండీలు తదితరులు ఉన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి సన్మానం

నంది పేట: మండలంలోని శాపూర్ గ్రామానికి చెందిన మంజుల అనే ఎంబీబీఎస్ విద్యార్థిని మంజులను మంగళవారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆరె గంగాధర్ సన్మానించారు. ముందుగా స్థానిక సర్పంచ్ పెద్దగొండ లక్ష్మి సన్మానించారు. పేద కుటుంబానికి చెందిన మంజుల ఇటీవల ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు పెద్దగొండ మోహన్, సక్కరి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నారు.

మైనార్టీ గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రంగాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలోని 5,6,7 తరగతులకు గానూ ఒక్కో తరగతికి 20 మంది విద్యార్థినులకు అవకాశం ఉందని, ఆసక్తి గల విద్యార్థిను లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉన్నత విద్యతో పాటు నాణ్యమైన భోజన వసతి కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మందు ధరఖాస్తు చేసుకున్న వారికే ప్రాధాన్యత ఇస్తామన్నారు. పాఠశాలలోప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

హసాకొత్తూర్‌లో గొర్రెల పంపిణీ

కమ్మర్‌పల్లి: మండలంలోని హసాకొత్తూర్ గ్రామానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన గొర్రెల యూనిట్లను మంగళవారం ఎంపీపీ మలావత్ కౌసల్య ప్రకాష్, జడ్పీటీసీ దాసరిలక్ష్మీ భాస్కర్‌యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బక్కూరి గోపి, ఎంపీటీసీ తెడ్డు రాజన్న, మండలపార్టీ అధ్యక్షుడు లుక్కగంగాధర్, నాయకులు బద్దం చిన్నారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

సూక్తి

మనకోసం చేసే పని మనతోనే అంతరించిపోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి


ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పాండాలకు ఓ ఆసుపత్రి

నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.



జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. వ్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్ !
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? :
మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు వేయండి





● నాకూ బాధగానే ఉంది..

నిర్వాసితుల బాధ నాకు తెలుసు. నాకూ బాధగానే ఉంది. భూములు కోల్పోతే ఎంత ఇబ్బంది ఉంటదో నాకు తెలుసు. మీ భూములు ఇస్తేనే మంచిప్ప రిజర్వాయర్ అవుతది. 120 గ్రామాలకు నీళ్లు వస్తయి. రెండు పంటలు పండుతాయి. మీకు మంచి పరిహారం ఇప్పిస్తాం. - బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ ఎమ్మెల్యే



ఎస్సారెస్పీకీ భూములు ఇచ్చినం..

జిల్లాలో కట్టిన ఎస్సారెస్పీకి కూడా భూములు ఇచ్చినం. అప్పుడు 18 గ్రామాలు ప్రాజెక్టు కింద పోయాయి. వారందరికీ పరిహారం అందించాం. కాళేశ్వరం పథకంతో జిల్లా సశ్యశామలం అవుతుంది. రైతుల బాధలు మాకు తెలుసు. మీకు నష్టం జరగకుండా మంచి పరిహారం వచ్చే విధంగా చూస్తం. - ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఆర్మూర్



రైతు బిడ్డగా కష్టాలు తెలుసు..

నేనూ రైతు బిడ్డనే. భూమిపోతే ఎంత ఇబ్బంది ఉంటదో నాకు తెలుసు. కొత్తగా రాష్ట్రం ఏర్పడింది. మనం కొట్లాడిందే నీళ్ల కోసం. సీఎం కేసీఆర్ ఆ నీళ్లను అందించేందుకే కాళేశ్వరం పథకం చేపట్టారు. మీకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే విధంగా చూస్తాం. ఇబ్బందులు రాకుండా వెంట ఉంటాం. - గణేష్‌గుప్తా, అర్బన్ ఎమ్మెల్యే



కాళేశ్వరంతో పూర్వ వైభవం..

నిజామాబాద్‌కు అన్నపూర్ణగా పేరుంది. కానీ పదేళ్ల నుంచి నీళ్లులేవు. ఉపాధి లేదు. పూర్వవైభవం తీసుకువచ్చేందుకే కాళేశ్వర పథకం చేపట్టారు. రైతులంతా సహకరిస్తేనే ప్రాజెక్టు త్వరగా నిర్మాణం అవుతుంది. భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తాం. రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం. - ఎమ్మెల్సీ రాజేశ్వర్

మాకు న్యాయం చేస్తేనే..

● బలవంతంగా తీసుకుంటే ఒప్పుకోం

● మంచిప్ప రిజర్వాయర్‌పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితుల డిమాండ్

భూములు ఇస్తాం

నిజామాబాద్, ఆంధ్రజ్యోతి : మాకు అన్ని విధాలా న్యాయం చేస్తేనే భూములు ఇస్తామని, బలవంతంగా లాక్కుంటే ఒప్పుకోమని మంచిప్ప భూ నిర్వాసితులు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని 20, 21వ ప్యాకేజీల కింద నిర్మిస్తున్న మంచిప్ప రిజర్వాయర్‌పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ కార్యక్రమానికి భూములు కోల్పోతున్న గ్రామాల వారితో పాటు కొత్తగా రానున్న ఆయకట్టు పరిధిలోని గ్రామాల వారు కూడా హాజరయ్యారు. మంచిప్ప రిజర్వాయర్ కోసం మోపాల్ మండల పరిధిలోని మంచిప్ప గ్రామంతో పాటు అమ్రాబాద్, బైరాపూర్ తండా, కొక్యానాయక్ తండా, జైత్యానాయక్ తండా, మోతిరాం నాయక్ తండా, చంద్రనాయక్ తండా, వెంకట్రాం తండా, గోంద్యానాయక్ తండాల్లోని 1200 ఎకరాల భూములను ప్రభుత్వం తీసుకోనుంది. వీటితో పాటు అటవీ శాఖకు చెందిన 786 ఎకరాలను కూడా తీసుకోనున్నారు. ఈ భూసేకరణపై నిర్వాసితులతో పాటు ఆయకట్టు పరిధిలోని రైతుల అభిప్రాయాలను కూడా సేకరించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ ఏళ్లతరబడి అటవీ ప్రాంతంలో ఉండి కాయకష్టం చేసి గ్రామాలను నిర్మించుకున్నాం. ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్నాం. గుడిసెలను తీసివేసి ఇళ్లు నిర్మించుకున్నాం. ప్రభుత్వం కూడా భూములకు పట్టాలు ఇచ్చింది. వాటిపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నాం. అటవీ ఉత్పత్తులను అమ్ముకుంటూ అభివృద్ధి అవుతున్నాం. తాత ముత్తాతల నుంచి అడవిపై ఆధారపడి ఇప్పుడే అభివృద్ధిలోకి వస్తున్న తమను భూములు విడిచిపెట్టి వెళ్లమంటే ఎలా అని నిర్వాసితులు పర్యావరణ అధికారులను ప్రశ్నించారు. తాము భూములు వదిలిపెడితే తమ పిల్లల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ భూములను వదిలి మీరిచ్చే పరిహారం తీసుకొని వెళితే ఎక్కడ కూడా తమకు ఎకరం భూమి రాదని వారు అన్నారు. భూమికి బదులు భూమిని ఇవ్వాలన్నారు. అన్ని తండాల వారికి ఒకే దగ్గర ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రతీ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. 2013 భూసేకరణ చట్టం ద్వారా భూములకు పరిహారం ఇప్పించాలని కోరారు. ప్రతీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. 20 ఏళ్ల పాటు ప్రతీ కుటుంబానికి నెలకు 2వేల చొప్పున పింఛన్ ఇవ్వాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో చేపట్టిన కొండపోచమ్మ ప్రాజెక్టు భూనిర్వసితులకు పరిహారం ఇచ్చిన విధంగానే ఇక్కడ కూడా ఇవ్వాలన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చకుంటే భూములను విడవమన్నారు. ఎంత నిర్బంధం సాగించినా ఇక్కడి నుంచి వెళ్లమని తెలిపారు. ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని తెలిసినప్పటి నుంచి తమ గ్రామాల్లోని యువకులకు పెళ్లికి ఎవరూ పిల్లని ఇవ్వడం లేదని వారు వాపోయారు. తమ ఆడపిల్లలను కూడా ఎవరూ పెళ్లి చేసుకోవడం లేదన్నారు. కనీసం భూములను అమ్ముకుందామన్నా ఎవరూ కొనడం లేదని అన్నారు. తమకు నష్టం కలిగించే ఏ నిర్ణయం ప్రభుత్వం తీసుకోరాదన్నారు. మెజార్టీ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పరిహారం అందించాలన్నారు. మంచిప్ప రిజర్వాయర్ వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. 786 ఎకరాల్లో ఉన్న అటవీ సంపద మునిగిపోతుందన్నారు. ఆ అడవుల్లో 50 నుంచి 100 ఏళ్ల వయసు ఉన్న చెట్లు ఉన్నాయన్నారు. అటవీ జంతువులు కూడా ఉన్నాయన్నారు. రిజర్వాయర్ వల్ల వాటన్నింటినీ కోల్పోతామన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్యాకేజీల డిజైన్‌కు అనుగుణంగానే నిర్మాణం చేయాలన్నారు. మంచిప్ప రిజర్వాయర్ ఎత్తు పెంచడం వల్ల ఆయకట్టు పెరిగే అవకాశం లేదన్నారు. ఆ ప్యాకేజీలకు అనుగుణంగానే కొత్త ఆయకట్టు ఉందన్నారు. కొత్త ఆయకట్టు ఏమీ రాలేదని తెలిపారు. పాత డిజైన్‌కు అనుగుణంగానే ఒకట్నీర టీఎంసీతో కొండెం చెరువును కొనసాగించాలన్నారు. ఏమి ఆశించి ఈ రిజర్వాయర్ ఎత్తు పెంచారో ఇంజనీర్లు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అప్పుడు ప్యాకేజీ డిజైన్ చేసింది కూడా ఈ ఇంజనీర్లేనని వారు తెలిపారు. ప్రజలకు నష్టం జరగకుండా అన్ని హామీలు ఇచ్చి పనులకు ముందే డబ్బులు చెల్లిస్తే అప్పుడు తమ భూములను ఇస్తామని వారు తెలిపారు. లేకుంటే ఎంతకైనా తెగించి పోరాడుతామన్నారు. నేరెళ్ల ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. పోలీసు, రెవెన్యూ అధికారుల ద్వారా ఒత్తిడి తెచ్చి కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తే తామేమీ భయపడేది లేదని వారు తేల్చి చెప్పారు. నిర్వాసిత గ్రామాల్లో నిర్వహించాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ నగరంలో ఎందుకు నిర్వహించారని వారు ప్రశ్నించారు. తమ తండాల్లోని కొంతమంది రైతుల భూములకు ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదన్నారు. వారి భూములు తీసుకుంటే వారికి వచ్చే పరిహారం ఏమిటని ఆయా తండాల వాసులు ప్రశ్నించారు. తమకు పూర్తి పరిహారం అందించి పునరావాసం కల్పిస్తేనే బయటకి వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే షకీల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ భిక్షపతి, అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన ఆయా గ్రామాల రైతులు

● భారీ భద్రత మధ్య ప్రజాభిప్రాయ సేకరణ..

ప్రజాభిప్రాయ సేకరణకు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వద్ద ప్రతీ ఒక్కరిని తనిఖీలు చేసిన తర్వాతనే లోపలికి పంపించారు. ఈ కార్యక్రమానికి రైతులతో పాటు ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరయ్యారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఎలాంటి ఆందోళనలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా ఈ చర్యలు తీసుకున్నారు. చివరకు మీడియా వారి వద్ద కూడా మఫ్టీలో పోలీసులను పెట్టారు. జిల్లాలోని రెవెన్యూ అధికారులు అంతా ఈ ప్రజాభిప్రాయ సేకరణ వద్దే ఉండి పర్యవేక్షించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరైనందున వారికి నిరసనలు ఎదురు కాకుండా ఉండేందుకు ముందస్తుగా ఈ చర్యలను చేపట్టారు.

ప్రాజెక్టుతోనే భవిష్యత్తు..



కాళేశ్వర పథకం ద్వారానే జిల్లాకు భవిష్యత్తు ఉంది. జిల్లాకు నీళ్లు వస్తాయి. రెండు పంటలు పండుతాయి. రైతు లందరూ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలి. నిర్వాసితులను పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకుంటుంది. మంచి పరిహారం వచ్చే విధంగా చూస్తుంది. రైతులు ప్రాజెక్టుకు సహకరించాలి.

- ఎమ్మెల్సీ వీ.జీ.గౌడ్

రిజర్వాయరే అవసరం లేదు..



గతంలో ఇచ్చిన ప్లాన్ ప్రకారమే కొండెం చెరువును వినియోగించుకోవాలి. ఈ రిజర్వాయర్ చేపట్టడం వల్ల మా భూములన్నీ పోతున్నాయ్. అప్పుడు ఇదే ఇంజనీర్లు ప్లాన్ ఇచ్చారు. ఈ రిజర్వాయర్ చేపట్టడం వల్ల ఆయకట్టు పెరిగింది కూడా ఏమీ లేదు. మరి ఎందుకు చేపడుతున్నారు. రైతులంతా ఆందోళనలో ఉన్నారు. దీనివల్ల ఉపయోగం ఏమిటి? భూములు కోల్పోయి రైతులు ఎక్కడికి పోవాలి. రైతులకు పరిహారం ఇతర విషయాలన్నీ అవగాహన చేసి మంచి నష్ట పరిహారాన్ని అందిస్తే తప్ప కదిలే పరిస్థితి లేదు.

- యాదగిరి, ఎంపీపీ

గ్రామంతోనే ఉపాధి..



మా గ్రామంతోనే మాకు ఉపాధి ఉంది. అంతో ఇంతో కష్టపడి భూమిని కొనుక్కున్నాం. ఇప్పటికీ కష్టపడుతున్నాం. భూములు తీసుకుంటున్నరు. ఇళ్లు వదిలిపెట్టమంటున్నరు. లక్షల విలువ చేసే భూములను ఇడిసిపెట్టి ఎక్కడికి పోవాలి. మా ఊరు సుట్టూ గుట్టలున్నాయి. వర్షాలు పడితే పంటలు పండుతున్నాయి. ఇప్పుడు అన్నీ బంజేసి ఏ ఊరికి వెళ్లి బతకాలి. మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి. న్యాయం చేస్తేనే భూములు ఇచ్చేది. తగిన నష్ట పరిహారం అందించాలి. భూములు చూయించాలి. అప్పుడే భూములు ఇచ్చేందుకు రైతులు సమ్మతి తెలిపే అవకాశం ఉంటుంది.

- అజీమ్, మంచిప్ప

మా పిల్లల భవిష్యత్తు ఏమిటీ ?



మా భూములను తీసుకుంటే మా పిల్లల భవిష్యత్తు ఏం కావాలి. ఏళ్ల తరబడి ఈడనే ఉన్నాం. గిప్పుడొచ్చి భూములు ఇవ్వమంటున్నరు. కష్టపడి ఇళ్లు కట్టుకున్నాం. మీరిచ్చే పైసలతోని గొడ్డు గోదా వదిలిపెట్టి ఎక్కడికెళ్లి బతకాలి. మమ్మల్ని పట్టించుకునేదెవరు. మాకు పూర్తిస్థాయి భరోసా ఇచ్చి డబ్బులిస్తేనే భూములు ఇస్తం. లేకుంటే అక్కడి నుంచి కదిలేది లేదు.

- లక్ష్మీ, మంచిప్ప

మేం ఎడ్డోళ్లం కాదు..



మేం ఎడ్డోళ్లం, గుడ్డోళ్లం కాదు. మా తాతల నాటి నుంచి ఇక్కడనే ఉంటున్నాం. గిప్పుడొచ్చి భూములు అడుగుతున్నరు. రూపాయ్ రూపాయ్ కూడబెట్టి భూములు కొనుకున్నం. కష్టపడ్డాం. పిల్లల్ని పెంచుకుంటున్నాం. వ్యవసాయం చేసి బతుకుతున్నాం. భూములు, జాగలు వదిలిపెట్టి ఎల్లిపొమ్మంటున్నారు. ఎక్కడికి పోవాలి. గీ వయసులో ఇవన్నీ వదిలిపెట్టి ఎట్లా బతకాలే. ఎవరు చెప్పినా మాకు న్యాయం జరిగేదాక భూములు ఇచ్చేది లేదు.

- బాయమ్మ, మంచిప్ప

మమ్మల్ని ఆదుకోవాలి..



తాత ముత్తాతల నుంచి ఇక్కడనే బతుకుతున్నాం. చెట్లమీద ఆధారపడి బతుకుతున్న గిరిజనులం మేము. మా భూములను తీసుకుంటే మేము ఎక్కడికెళ్లి బతకాలి. మా పరిస్థితి ఏంటి. గుట్టల్లో చెట్లమీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నం. భూములను అభివృద్ధి చేసినం. ఇళ్లు, వాకిలి వదిలిపెట్టి పొమ్మంటున్నరు. గొడ్డు, గోదా వదిలి ఎక్కడికి వెళ్లాలి. మా తాత ముత్తాతలు ఇక్కడే పుట్టి ఇక్కడే చనిపోయారు. మా పరిస్థితి ఏంటి. ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఉంటే ఆలోచించాలి. ప్రభుత్వం కొత్తగా తీసుకున్న నిర్ణయంలో ఆయకట్టు పెరిగే అవకాశాలు ఏమీ కనబడటం లేదు. అలాంటప్పుడు భూములు ఎందుకు.

- ప్రతాప్‌సింగ్, బైరాపూర్ తండా



ఇల్లు పోతుంది, భూమి పోతుంది..

మా భూములు పోతున్నాయ్. ఇళ్లు పోతున్నాయ్. ఎట్ల బతకాలి. మా దేవుళ్లు, సమాధులు అన్నీ ఇక్కడే ఉన్నాయ్. వ్యవసాయం చేస్తున్నాం. అటవీ ఉత్పత్తులు అమ్ముకుంటూ బతుకుతున్నాం. గుడిసెలు తీసేసి ఇప్పుడిప్పుడే ఇళ్లు కట్టుకున్నాం. కొద్దిగా నిబ్బరపడ్డాం. ఇప్పుడు పొమ్మంటే ఎట్ల. - రతన్‌సింగ్, అమ్రాబాద్



ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం..

నిర్వాసితుల అభిప్రాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం. ఎవరినీ బలవంతం చేయడం లేదు. అందరూ సహకరించాలి. ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగానే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాం. అందరూ సహకరిస్తేనే ప్రాజెక్టులు చేపడుతాం. పరిహారం ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగానే అందిస్తాం. పునరావాసం కల్పిస్తాం. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే ఈ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాం. ప్రభుత్వ అటవీ భూములతో పాటు తొమ్మిది తండాలు, ఒక గ్రామంలో సుమారు 1200 ఎకరాల భూమిని సేకరిస్తాం. రైతులకు మెరుగైన ప్యాకేజీని అందిస్తాం. - కలెక్టర్ రవీందర్‌రెడ్డి



ఈ ప్రాజెక్టుతో లక్షా 80వేల ఎకరాలకు నీళ్లు..

ఈ ప్రాజెక్టుతో జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో లక్షా 80వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. 20, 21 ప్యాకేజీల ద్వారా ఈ నీటిని అందిస్తాం. మంచిప్ప రిజర్వాయర్ ద్వారా ఈ నీటిని సరఫరా చేస్తాం. ఈ రిజర్వాయర్ కోసం భూసేకరణ చేపడుతాం. రైతుల అభిప్రాయాలు సేకరించేందుకే ఈ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాం. అందరూ సహకరించాలి.

- మధుసూదన్‌రావు, కమిషనర్, గోదావరి బేసిన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.


-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆయకట్టు..పెరిగేటట్టు !

సదాశివనగర్ మండలం భూంపల్లి రిజర్వాయర్ నుంచి తవ్విన కాలువ



- ప్రాణహిత- చేవెళ్ల కాళేశ్వరం ప్రాజెక్టులో రీడిజైన్
- అదనంగా 84వేల ఎకరాలను చేర్చుతూ రూపకల్పన
- కామారెడ్డి జిల్లాలో 2.40 లక్షల ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టు

ఆంధ్రజ్యోతి,కామారెడ్డి: కామారెడ్డి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టును పెంచుతూ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ప్రాణహిత చేవెళ్ల ఎత్తిపోతల పథకంలోని 22వ ప్యాకేజికి సంబంధిత శాఖ అధికారులు కొత్త రూపును తీసుకొచ్చారు. ఈ ప్యాకేజి ద్వారా గతంలో జిల్లాలో 1.56 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలని నిర్ణయించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టుగా రీడిజైన్ చేసి అదనంగా 84వేల ఎకరాలను చేర్చుతూ జిల్లాలోని 22వ ప్యాకేజీని అధికారులు రూపొందించారు. దీంతో జిల్లాలో 2.40లక్షల ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో ఆరు రిజర్వాయర్లను నిర్మించాలని ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు జిల్లాలో చేపట్టేందుకు పర్యావరణ అనుమతుల్లో భాగంగా బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు.

● కాళేశ్వరం ప్రాజెక్టులోకి 22 ప్యాకేజీ..

కామారెడ్డి జిల్లాకు సాగు నీరు అందించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ హయాంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఈ పథకం పనులకు 2008లో కామారెడ్డిలో శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు 20, 21, 22 ప్యాకేజీలు రూపొందించారు. 2014లో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 22 ప్యాకేజిని రద్దు చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నది పై ఇష్టానుసారంగా ప్రాజెక్టులను నిర్మించడంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీరు రావడం కష్టమని భావించి ప్రభుత్వం 22 ప్యాకేజి పనులు చేపట్టినా లాభం లేదని రద్దు చేసింది. తర్వాత పలు ప్రతిపాదనలు రూపొందించి మిడ్‌మానేర్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి అక్కడి నుంచి కామారెడ్డి జిల్లాకు నీటిని తరలించాలన్న ప్రణాళికను ముందుకు తెచ్చారు. ఇది సాధ్యం కాదని తేలడంతో ప్రభుత్వం ఇప్పటి పాత డిజైన్ ముందుకు తెచ్చింది. అందులో భాగంగానే 22వ ప్యాకేజిని ప్రభుత్వం రీడిజైన్ చేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా 22వ ప్యాకేజిని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోకి తీసుకొచ్చారు. దీంతో జిల్లాలోని ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరం ప్రాజెక్టుగా పేర్కొంటున్నారు.

● 84వేల ఎకరాలకు పెరిగిన ఆయకట్టు..

జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా టీఆర్ఎస్ ప్రభుత్వం 22వ ప్యాకేజిని రీడిజైన్ చేసింది. ఈ ప్యాకేజిని రీడిజైన్ ద్వారా జిల్లాలోని ప్రాజెక్టు కింద 84 వేల ఎకరాల ఆయకట్టు పెరిగింది. ఇంతకు ముందు 1.56వేల ఆయకట్టు ఉండగా 84వేల ఎకరాలు పెరగడంతో 2.40 లక్షల ఎకరాలకు చేరింది. భూంపల్లి రిజర్వాయర్ నుంచి మూడు రిజర్వాయర్లకు ప్రతిపాదనలు చేశారు. రైట్ కెనాల్ ద్వారా గాంధారి మండలం గుజ్జుల్ రిజర్వాయర్‌లో 0.50 టీఎంసీ, కాటేవాడి రిజర్వాయర్ 1 టీఎంసీ నీటిని నింపుతారు. బ్రిడ్జి కెనాల్ ద్వారా అమర్లబండ రిజర్వాయర్‌లో 1.60 టీఎంసీ, మోతె రిజర్వాయర్‌కు 1.50 టీఎంసీల నీటిని సరఫరా చేయనున్నారు. కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వం చేపట్టనున్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 2.40 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేలా సంబంధిత అధికారులు 22వ ప్యాకేజిని రీడిజైన్ చేశారు. జిల్లాలో ఈ ప్యాకేజి పూర్తయితే కామారెడ్డి నియోజకవర్గంలోని కామారెడ్డి, దోమకొండ, బీబీపేట్, భిక్కనూరు, మాచారెడ్డి, రాజంపేట్ మండలాల్లో 82,200ల ఎకరాలకు, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి, సదాశివనగర్, లింగంపేట్, తాడ్వాయి మండలాల్లోని 95,200ల ఎకరాలకు, బాన్సువాడ నియోజకవర్గంలో బాన్సువాడ, నసురుల్లాబాద్, వర్ని మండలాలకు 12వేల ఎకరాలతో పాటు మెదక్ జిల్లాలో 16వేల ఎకరాలకు సాగు నీరు అందించేలా రీడిజైన్ చేశారు.

● ఆరు రిజర్వాయర్ల ఏర్పాటుకు ప్రణాళికలు..

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 22వ ప్యాకేజి కింద జిల్లాలో ఆరు రిజర్వాయర్లను నిర్మించాలని సంబంధిత శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా 20, 21, 22 ప్యాకేజిలను రూపొందించారు. 20వ ప్యాకేజిలో మాసాని చెరువు, 21వ ప్యాకేజిలో కొండెం చెరువు ద్వారా నీటిని తీసుకొచ్చి కామారెడ్డిలో 22వ ప్యాకేజి కింద కాటేవాడి రిజర్వాయర్, గుజ్జుల్ రిజర్వాయర్, భూంపల్లి రిజర్వాయర్, తిమ్మక్‌పల్లి రిజర్వాయర్, కాచాపూర్ రిజర్వాయర్, మోతె రిజర్వాయర్లకు అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ ప్రణాళికలను ప్రభుత్వానికి నివేదించారు. ఇప్పటికే ప్యాకేజిలోని భూంపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన పనులు చేపట్టారు. కాలువలు తవ్వడానికి భూ సేకరణ పూర్తి అయింది. కాలువల పనులు కూడా చేపట్టారు.

● నేడు ప్రజాభిప్రాయ సేకరణ..

జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల్లో భాగంగా బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. జిల్లాలోని దేవునిపల్లిలో గల లక్ష్మీదేవిగార్డెన్‌లో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డుతో పాటు జిల్లా కలెక్టర్ , ప్రజాప్రతినిధులు సమక్షంలో ప్రాజెక్టు అధికారులు ప్రజలు, రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో 22వ ప్యాకేజి పనులు చేపట్టేందుకు అవసరమైన భూ సేకరణకు, రిజర్వాయర్ల నిర్మాణంలో ముంపు ప్రాంతాలు ఉంటే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆ ప్రాంత ప్రజలు, రైతుల నుంచి అభిప్రాయలు తీసుకోనున్నారు. ప్రజల అభిప్రాయాలను రికార్డు చేసి ప్రభుత్వానికి పంపనున్నారు.

ఉపాధిహామీ పనులను పకడ్బందీగా చేయించండి

● జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు



ఖిల్లా : ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కోట్ల రూపాయలను వెచ్చించి ఉపాధిహామీ పనులు చేయిస్తుందని అధికారుల నిర్లక్ష్యం వల్ల ఫలితాలు రావడంలేదని జిల్లా పరిషత్ చైర్మన్ దఫెదార్‌రాజు అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశం హాల్‌లో గ్రామీణాభివృద్ధి శాఖలపై సమీక్ష నిర్వహించారు. అధ్యక్షతన వహించిన చైర్మన్ ఉపాధిహామీ పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఉపాధిహామీ పనులకు వెళ్లిన వారు ఇలా వెళ్లి.. అలా వస్తున్నారని అన్నారు. ఉపాధిహామీ పనులను పంట పొలాల్లో, కాల్వల వద్ద పనులు చేయిస్తే ఆశించిన మేర ఫలితాలు ఉంటాయన్నారు. భూముల సర్వేలో జాప్యానికి కారణాలు ఏమిటని అధికారులను ప్రశ్నించారు. పదే పదే ఆదేశించినా మార్పు రావడం లేదన్నారు. ఉపాధిహామీ పనులకు క్షేత్రస్థాయి సిబ్బందిని ఎందుకు నియమించడం లేదని గాంధారి సభ్యుడు తానాజీరావ్ అధికారులను ప్రశ్నించారు. స్పందించిన చైర్మన్ సిబ్బందిని నియమించుకోవాలని అధికారిని ఆదేశించారు. అటవీశాఖ ద్వారా ఎన్ని మొక్కలు నాటారని అటవీశాఖ అధికారిని ప్రశ్నించారు. హరితహారం కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున రైతులు పొలాలకు వెళ్ళడానికి వీలుగా మట్టిరోడ్డుకు బదులు కంకరోడ్లను వేయాలని సంబంధిత అధికారులను చైర్మన్ ఆదేశించారు. డబుల్ బెడ్ రూం పనుల్లో జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు నిర్మించిన మరుగుదొడ్లకు డబ్బులు చెల్లించడంలేదని సభ్యుడు తానాజీరావ్ అధికారిని ప్రశ్నించగా డబ్బులు వెంటనే లబ్ధిదారులకు అందేలా చూడాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. ఉపాధిహామీ కూలీలకు సైతం డబ్బులు వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలన్నారు. జుక్కల్ సభ్యుడు మాధవరావ్ మాట్లాడుతూ నిజామాబాద్ నుంచి బీదర్, ఔరద్ వరకు ఆర్టీసీ బస్సును నడిపించాలని సంబంధిత అధికారికి సూచించారు. మధ్యాహ్నం జడ్పీ వైస్ చైర్మన్ సుమనరెడ్డి అధ్యక్షతన ఉద్యానవన, మార్కెటింగ్, వ్యవసాయశాఖలపై సమీక్షలు నిర్వహించారు. పసుపు పండించే రైతులకు సబ్సిడీపై యంత్రాలను పంపిణీ చేస్తున్న తీరు పై సుమనరెడ్డి అధికారిని ప్రశ్నించారు. ప్రస్తుతం సబ్సిడీపై పసుపు ఉడకబెట్టే యంత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా నాబార్డ్ నిధులతో 4వేల హెక్టార్‌ల పసుపు రైతులకు సబ్సిడీ ఇవ్వడం జరిగిందన్నారు. మార్కెటింగ్ శాఖ ద్వారా ఇప్పటి వరకు ఎన్ని గోదాములు నిర్మించారని సంబంధిత అధికారిని సుమనరెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తికాని గోదాములను సకాలంలో పూర్తిచేసి రానున్న ఖరీఫ్‌కు రైతులకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశాలను జడ్పీ సీఈవో గోవింద్ పర్యావేక్షణలో సభ్యుడు తానాజీరావ్, లక్ష్మిదాసరి, డాంగె స్వాతి, మాధవరావ్ దేశాయి, సామెల్ చిన్నబాలిక్, బిళ్ళ సరోజిని, ఆయాశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.15,9.15
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS 1.00,3.30,8.15,10.45
PVR 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR 11.10,1.50,5.00,7.35,10.50
INOX 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
BIG Cinemas AMEERPET ఎ/సి - 11.00,1.50,7.40
BIG Cinemas SHAMEERPET - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - 11.00,2.20,7.55,10.45
Cinépolis ATTAPUR ఎ/సి - 11.10,2.00,7.35
Cine Planet - కొంపల్లి 10.50,4.00,7.40
ఎ/సి - 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,9.15
ASIAN ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN - అత్తాపూర్ 4.40,10.40
ASIAN RADHIKA రాధిక - కాప్రా 1.50,7.40
BVK MULTIPLEX ఎ/సి - 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30
గంగ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30AM
స్వప్న - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:
SVR శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా
సెలక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
రేపటి నుండి:
సీతారామా - మణుగూరు
సాయికృష్ణ - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
శుక్రవారం నుండి:
వెంకటేశ్వర - నల్గొండ
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
రంగా 70 ఎ/సి - వనపర్తి
భవాని ఎ/సి - పరిగి
దుర్గా కళామందిర్ - జగిత్యాల
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
కేజేఆర్ - భువనగిరి
బాలాజీ - సిద్దిపేట

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.15,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి









గణనాథులు రెడీ

● వివిధ ఆకృతుల్లో, రంగుల్లో మూషికవాహనుడు ● కామారెడ్డి జిల్లా కేంద్రంలో వినాయకుల అమ్మకాల జోరు
● కావాల్సిన రూపాల్లో సిద్ధం చేస్తున్న కళాకారులు ● మరో రెండు రోజుల్లో మండపాల్లో కొలువు దీరనున్న గణనాథులు

కామారెడ్డి : వినాయక చవితి వచ్చిందంటే చాలు.. చిన్నా, పెద్ద అందరిలో ఉత్సాహం నెలకొంటుంది. ముఖ్యంగా యువత ముందు నుంచే గణనాథుల విగ్రహాల వేటలో పడతారు. ఎలాంటి విగ్రహం కొనాలి..? ఎక్కడ కొనాలి..? ఎంత ధరలో కొనాలి...? అనే ప్రశ్నాలు వారిని వెంటాడుతుంటాయి. ఇప్పుడు ఆ సమస్య లేకుండా స్థానికంగానే సరసమైన ధరల్లో వివిధ ఆకృతుల్లో, రంగుల్లో లభిస్తున్నాయి. వినాయక చవితికి నెల రోజుల ముందు నుంచే యువకుల్లో ఉత్సాహం మొదలవుతుంది. అందుకు అవసరమైన విఘ్నేశ్వరుడి విగ్రహాల కోసం హైదరాబాద్ నగరానికి వెళ్లి కొనుగోలు చేసే వారు. అయితే అది వ్యయప్రయాసాల సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోనే రాజస్థాన్, కలకత్త నుంచి వచ్చిన కళకారులు కామారెడ్డిలోనే విగ్రహాల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో కంటే తక్కువ ధరలకే అందిస్తూ వారు ఉపాధి పొందుతూ మరో 50 మందికి పైగా ఉపాధి చూపుతున్నారు. రాజస్థాన్‌కు చెందిన కళకారులు కామారెడ్డి ఇంటర్నేషనల్ హోటల్ సమీపంలో విగ్రహాల తయారీని చేపడుతున్నారు. కలకత్త నుంచి వచ్చిన కళకారులు మట్టి వినాయక భారీ విగ్రహాలను సిరిసిల్లా రోడ్డులో తయారు చేస్తున్నారు. భార్య పిల్లలతో వచ్చి విగ్రహాల తయారు కేంద్రాలను కామారెడ్డిలో ఏర్పాటు చేయడంతో కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు ఎల్లారెడ్డి, బాన్సువాడ, సిరిసిల్లా, ఎల్లారెడ్డిపేట్, గంబీరావుపేట్, ప్రాంతాల నుంచే కాకుండా కామారెడ్డి డివిజన్ పరిధిలోని మండలాలు, గ్రామాల ప్రజలు గణేష్ మండళ్ల నిర్వహకులు తయారీ కేంద్రాలకు వచ్చి అందుబాటులోనే విగ్రహాలు రంగు రంగుల డిజైన్లతో అందుబాటులో ఉండడంతో కొనుగోలు చేపడుతున్నారు.

విగ్రహాల తయారీ ఇలా..

విగ్రహాల తయారికి అవసరమయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌ను రాజస్థాన్ నుంచి, కొబ్బరి పిచ్‌ను బెంగూర్‌లోని సేలమ్ నుంచి తెప్పిస్తారు. వాటిని నీటితో కలిపి సాంచాలో వేసి ఆరిన తర్వాత తీస్తారు. అనంతరం వినాయకుని చేతులు, చేతిలో పెట్టే అయుదాలు, విడిగా తయారు చేసి వాటిని అతికిస్తారు. విగ్రహాలకు రూపు వచ్చిన తర్వాత రంగులను అద్ది అందంగా రూపుదిద్దుతారు. నాలుగు నుంచి 20 అడుగుల ఎత్తు ఉన్న విగ్రహాలను తయారు చేస్తారు. వాటి సైజ్ ఆదారంగా ధరలను నిర్ణయిస్తారు. వీటిని వినాయకచవితికి ఆరు నెలల ముందు నుంచే తయారు చేస్తారు. వినాయక చవితికి గణనాథుని విగ్రహాలు, నవరాత్రోత్సవాలకు దుర్గభవాని విగ్రహాలను తయారు చేస్తూ వారు ఉపాదిని పొందుతున్నారు. పండగ ముగిసిన తర్వాత పలు దేవత మూర్తులు, చిన్న చిన్న విగ్రహాలను తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తారు.

వివిధ ప్రాంతాల నుంచి ఆర్డర్లు..

వినాయక విగ్రహాల కోసం గతంలో మండపాల నిర్వహకులు హైదరాబాద్‌కు వెళ్లే వారు. కొనుగోలు చేసిన తర్వాత వాహనాల్లో వాటిని తరలించేందుకు వారు పడే ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. వినాయక విగ్రహాల ధర కంటే వాటిని తరలించడానికే ఎక్కువ ఖర్చు అయ్యేదని పలువురు మండపాల నిర్వహకులు పేర్కొంటున్నారు. కాని కామారెడ్డి జిల్లా కేంద్రంలో విగ్రహాలు లభిస్తుండడంతో రవాణా ఖర్చులు బారీగా తగ్గే అవకాశం ఉంటుందని మండపాల నిర్వహకులు తెలిపారు. ధరలు కూడా ఇతర ప్రాంతాలకంటే తక్కువగా ఉంటున్నాయి.

పండగకు నెల రోజుల ముందు నుంచే ప్రత్యేకంగా అర్డర్లు ఇచ్చి తయారు చేయించుకుంటున్నారు. ఇక్కడికి కామారెడ్డి జిల్లాకు చెందిన వారే కాకుండా రాజన్నసిరిసిల్లా జిల్లా, మెదక్ జిల్లాలకు చెందిన వారు వచ్చి అర్డర్లు ఇస్తున్నారు. కామారెడ్డి చుట్టు పక్కల గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులు వచ్చి గణనాథులను కొనుగోలు చేస్తున్నారు.



అందుబాటు ధరల్లోనే విక్రయిస్తున్నాం..




హైదరాబాద్ కంటే తక్కువ ధరలో వినాయక విగ్రహాలను విక్రయిస్తున్నాం. గణేష్ మండపాల నిర్వహకులకు నచ్చిన విధంగా అర్డర్ తీసుకొని తయారు చేసి ఇస్తున్నారు. గత మూడు సంవత్సరాల నుంచి కామారెడ్డిలో గణపతి విగ్రహాలను తయారు చేస్తున్నాం. గతంలో కంటే వినాయక మండపాల నిర్వాహకులు వచ్చి గణపతి ప్రతిమల అర్డర్‌ను ఇస్తున్నారు. వారికి కూడా రవాణా ఖర్చులతో పాటు వారు కోరుకున్న విధంగా డిజైన్లలో గణనాథులను తయారు చేసి అందుబాటు ధరల్లో అందిస్తున్నాం.

- గులాబ్‌రామ్, విగ్రహాల తయారుదారుడు, రాజస్థాన్



కామారెడ్డిలో వివిధ రూపాల్లో తయారు చేసిన వినాయకులను అమ్మకానికి సిద్ధంగా ఉంచిన దృశ్యాలు



బ్యాంకుల బాదుడు!

● పెనుభారంగా చార్జీలు ● ఎస్‌బీఐ నుంచి ప్రైవేట్ వరకు ఇదే వసూళ్లు
● అదనంగా సర్కారీ పన్నులు ● ఆందోళనలో ఖతాదారులు

నందిపేట : నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలని, డిజిటల్ చెల్లింపులను వేగవంతం చేయాలని ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. ఇవేమి పట్టని బ్యాంకులు మాత్రం ఎడాపెడా చార్జీలను బాదేస్తున్నాయి. ఖతాదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఖాతాలో కనీస నిల్వలు తప్పని సరిగా ఉండాలని, పరిమితికి మించి లావాదేవిలు నిర్వహిస్తే మోత మోగిస్తామని హెచ్చరిస్తున్నాయి. పేదల సేవలో తరించాల్సిన ప్రభుత్వ బ్యాంకులు కూడా వ్యాపార ధోరణితో ఆలోచిస్తున్నాయి. పొదుపు ఖాతా(సేవింగ్స్ అకౌంట్)లో కనీసనిల్వలు లేకుంటే అపరాధ రుసుం వసూళు చేసున్నాయి.

వసూళ్లు ఇలా..

నిజామాబాద్ జిల్లాలో సుమారు 40కి పైగా వివిధ బ్యాంకులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇందులో ఇందులో ప్రభుత్వ బ్యాంకులు 20. ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకులు నిర్వహిస్తున్న ఏటీఎంలు సుమారు 7వందలకు పైగా ఉన్నాయి. ఖాతాలో ఒక నెల కనీస నిల్వలు లేకున్నా బ్యాంకుల మాత్రం చార్జీల పేరిట ఖాతాలో కోత విధిస్తున్నాయి. ప్రైవేట్ బ్యాంకుల పరిస్థితైతే మరీ దారుణంగా ఉంది. పొదుపు ఖతాలో సుమారు కనీసం 2వేల నుంచి 10వేలు ఉండాలని నిబంధనలు విధిస్తున్నాయి. లేని పక్షంలో చార్జీలు వసూళు చేస్తున్నాయి.

ఎడాపెడా చార్జీలు..

పెద్దనోట్ల రద్దు తర్వాత నగదు కొరత తీవ్రమైన విషయం తెలిసిందే. దీంతో ప్రజలు ఆన్‌లైన్‌లో లావాదేవీలపై మొగ్గు చూపారు. ఇలాంటి పరిస్థితిలో ప్రజలను ప్రొత్సహించాల్సిన బ్యాంకులు ఎడాపెడా చార్జీలను బాదేస్తున్నాయి. నగదు బదిలీకి ఐఎంపీఎస్, ఎన్ఈఎఫ్‌టీ, ఆర్‌టీజీఎస్, యైపీఎస్, యూఎస్ఎస్‌డీ తదితర సేవలను జాతీయ చెల్లింపుల సంస్థ అందుబాటులోకి తీసుకు వచ్చింది. కానీ ఇక్కడ బ్యాంకులు వాటి కక్కుర్తిని ప్రదర్శిస్తున్నాయి. ఖతాదారులు ఆన్‌లైన్ సేవలను ఉపయోగిస్తుంటే(నగదు బదిలీ చేస్తుంటే) సుమారు ఐదు రకాల సేవా పన్నుల పేరిట చార్జీలు వసూళ్ళు చేస్తున్నాయి. రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు రూ.15, రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు రూ. 25 చార్జీ వసూళ్లు చేస్తున్నారు. ప్రస్తుతం యూపీఐ సేవలను ఉచితంగా అందజేస్తున్నామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.

వేసినా.. తీసినా..

ఖతాదారుడు తన ఖాతాలో డబ్బులు వేయాలన్నా, తీయాలన్నా చార్జీల బెడద తప్పడం లేదు. నెలకు మూడు నుంచి ఐదు మార్లు జరిగే లావాదేవీలకు మాత్రమే ఉచితం. ఆ తర్వాత రూ.50తో పాటు సేవా పన్ను పేరిట అదనంగా వసూళ్ల చేస్తున్నాయి. ప్రైవేట్ బ్యాంకులైతే ఉచిత లావాదేవీలు ముగిసిన తర్వాత రూ.150తో పాటు సేవా పన్నును నొక్కుతున్నాయి. బ్యాంకులు, ఏటీఎంలకు నెలలో నాలుగు సార్లకంటే ఎక్కువ వెళితే జేబులకు చిల్లులు పడడం ఖాయమంటున్నారు ఖతాదారులు. ప్రస్తుతం నామ మాత్రంగానే ఉన్న పన్నులు భవిష్యత్తులో పెరుగుతాయని బ్యాంకర్లు హెచ్చరిస్తున్నారు.

ఎస్ఎంఎస్ వచ్చినా మోతే..

సంక్షిప్త సమాచారం పైనా బ్యాంకులు ఖతాదారులను బాదేస్తున్నాయి. ప్రతీ బ్యాంకు మూడు నెలలకోసారి ఎస్ఎంఎస్‌ల పేరిట రూ.15తో పాటు సేవా పన్నును అదనంగా వసూలు చేస్తున్నాయి. ఏటీఎం సేవలపై కూడా ప్రతీ మూడు నెలలకోసారి రూ.125 నుంచి రూ.350 వరకు వసూళు చేస్తున్నాయి. దీనికి సేవా పన్ను మరీ అదనం. ఈ లెక్కన ఖతాదారుడిపై ఏటా భారం పడుతుందో అర్థం చేసుకోవచ్చు.

చెక్కు బుక్కులకు కూడా..

చెక్కు బుక్కులు కావాలంటే కొన్ని బ్యాంకులకు రుసుం చెల్లించాల్సిందే. 10 చెక్కులకు కూడిన బుక్‌లెట్‌కు రూ.30, 25 చెక్కుల బుక్‌లెట్‌కు రూ.75, 50 చెక్కుల బుక్‌లెట్‌కు రూ.150 వసూలు చేస్తున్నారు. అలాగే చిరిగిన లేదా పాడైన నోట్లను మార్చుకుంటే ఎస్‌బీఐ నోట్ల విలువను బట్టి వసూలు చేస్తోంది. చివరకు నగదు నోట్లను డిపాజిట్ మిషన్లో పెట్టినా భారం తప్పడం లేదంటున్నారు ఖతాదారులు.

డిజిటల్ పెరిగిన తర్వాత..

పెద్ద నోట్ల రద్దు తర్వాత మొబైల్ వ్యాలెట్ల వాడకం పెరిగింది. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు పోటీకి వచ్చాయి. ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమ్ ప్రైవేట్ సంస్థ అయినా పేటీఎంలు అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. సదరు సంస్థకు నగదు బదిలీ చేస్తే కొన్ని ఉచిత సేవలు అందిస్తుండగా మరి కొన్ని చార్జీలు వసూలు చేస్తున్నాయి. క్రెడిట్ కార్డు లేదా ఆన్‌లైన్ ద్వారా నగదు రీచార్జీ చేసినప్పుడు ఎటువంటి పన్నులు వసూలు చేయడం లేదు. కానీ తిరిగి అదే నగదును ఖతాలోకి మళ్లిస్తే మాత్రం చార్జీలు వసూలు చేస్తున్నాయి.

ఆన్‌లైన్ పైనా..

బస్సు, రైలు, విమానం, సినిమా టిక్కెట్లు, పరీక్ష ఫీజు, వివిధ పనులను ఇలా ఆన్‌లైన్‌లో చెల్లిస్తే నగదు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సింది పోయి రుసుం వడ్డిస్తున్నారు. ఆన్‌లైన్‌లో పేమెంట్లను గేట్‌వేల ద్వారా డెబిట్, క్రెడిట్ కార్డులు వినియోగించి బిల్లులు చెల్లించినా, సేవలు పొందినా బ్యాంకులకు ఫీజులు చెల్లించాల్సిందే. డెబిట్ కార్డు ద్వారా అయితే మొత్తం విలువపై రూ.0.75 నుంచి 1.25 శాతం, క్రెడిట్ కార్డుల ద్వారా అయితే 1.75 నుంచి 2.5 శాతం వరకు పన్ను విధిస్తున్నారు. నెట్ బ్యాంకింగ్, యూపీఐ మొబైల్ వ్యాలెట్ల ద్వారా చెల్లింపులు చేసినా రూ. 10తో పాటు సేవా పన్ను కూడా పడుతోంది.

వసూలు చేస్తున్న పన్నులు ఇలా..

- ఎన్ఈఎఫ్‌టీచ ఐఎంపీఎస్ విధానంలో అయితే రూ.10వేల వరకు రూ.2 సేవా పన్ను.
- రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు రూ.5.
- రూ.ఒకటి నుంచి రూ. రెండు లక్షల వరకు రూ.25 సేవా పన్ను
- ఆర్‌టీజీఎస్ విధానంలో రూ.రెండు నుంచి రూ.ఐదు లక్షల వరకు రూ.25 సేవా పన్ను
- రూ.ఐదు లక్షల నుంచి ఆ పైనా రూ.50 సేవా పన్ను.



బ్యాంకుల్లో డబ్బులు పొందాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. పెద్ద నోట్ల రద్దు తర్వాతకేంద్ర ప్రభుత్వం డిజిటల్ లావాదేవీలు నిర్వహించాలని పేర్కొన్నా,

పన్నులతో బాదుతున్నారు..

క్షేత్ర స్థాయిలు పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. సేవల పేరుతో బ్యాంకులు ఖతాదారులను ఎడాపెడా బాదేస్తున్నాయి. పూర్తిగా వ్యాపార ధోరణితో ఆలోచిస్తున్నాయి.

- చుక్కబొట్ల దేవారెడ్డి, నందిపేట, నిజామాబాద్ జిల్లా



ఏటీఎంలలో డబ్బుల నిల్వలు ఉండడం లేదు. ఏ క్షణంలోనైనా డబ్బు అవసరమైతే వడ్డీ వ్యాపారులనే సంప్రదించాల్సి వస్తోంది. ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహి

బ్యాంకులు తీరు మార్చుకోవాలి..

స్తున్నా బ్యాంకులు పన్నులతో ఇరగదీస్తున్నారు. ఇలా అయితే ఎలా? నోట్ల కష్టాలు తీరేటట్లు లేదు. మొబైల్ వ్యాలెట్లు వాడుతున్నా పన్నుల మోత తప్పడం లేదు.

- నలిమెల గంగారెడ్డి, సిర్పూర్, నిజామాబాద్ జిల్లా


కాస్త నిర్లక్ష్యం.. ప్రమాదాలకు ఆస్కారం..

» వినాయక మండపాల వద్ద జాగ్రత్తగా ఉండాలని పోలీసుల సూచన
» విద్యుత్ కనెక్షన్ల విషయంలో అప్రమత్తత అవసరం



సిద్ధం చేస్తున్న వినాయక మండపాలు

● మండపాల నిర్మాణంలో జాగ్రత్తలు — బీ అలర్ట్



- మండపాల నిర్మాణాన్ని మండలిల సభ్యులు విశాల ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలి.
- తడికెలు, గుడ్డలకు బదులుగా ఆస్‌బెస్టాస్ రేకులతో ఏర్పాటు చేసుకోవడం మంచిది. వీటి మూలంగా అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గుతుంది. వర్షానికి విగ్రహాలు తడుకుండా ఉంటాయి.
- రద్దీ అధికంగా ఉండే మండపాల వద్ద కాలనీవాసులు, భక్తులు దర్శించుకొని వెళ్లేలా ఏర్పాట్లు ఉండాలి.
- విద్యుత్ అవసరాల కోసం వినియోగించే పరికరాలు, తీగలు ఇతరత్రా వస్తువులన్నీ ఐఎస్ఐ మార్కు కలిగిన వాటినే వినియోగించాలి.
- దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి.
- వినాయక విగ్రహాల వద్ద ఏర్పాటు చేసే దీపాల నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి.
- మండపాల సమీపంలో పెట్రోల్, కిరోసిన్, గ్యాస్ సిలిండర్లను ఉంచరాదు.
- మండపాల వద్ద సరిపడా ఇసుక, నీరు,అగ్ని నిరోధక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి.
- పోలీసు, అగ్నిమాపక, విద్యుత్, వైద్యాధికారి సెల్ నెంబర్లను ఉంచుకోవాలి.
- వినాయక మండపాల వద్ద రాత్రి సమయాల్లో పెద్ద శబ్దంతో మైకులు పెట్టి పరిసర ప్రాంత వాసులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి.



సౌండ్ స్పీకర్లు

వినాయక చవితి వేడుకలు రెండు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. వేడుకల్లో సంస్కృతి, సంప్రదాయాలు, భక్తిభావాలు వెల్లివిరియడానికి వినాయక మండలిలు సిద్ధమవుతున్నాయి. నానాటికీ విగ్రహాల ప్రతిష్ఠాపన పేరుగుతూనే ఉంది. ఈ యేడాది సైతం గణనాథుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వేడుకల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఈ క్రమంలో వినాయక చవితి వేడుకల్లో భక్తితో పాటు మండపాల వద్ద భద్రత కూడా ముఖ్యం. అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉంటాయి. ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా పాటించాలి.

-ఆర్మూర్ అర్బన్

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట 6.00,9.00

SVC **సంగీత** 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

SVC **ఈశ్వర్** 70 ఎంఎం ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10
PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR FORUM MALL 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20


BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN MULTIPLEX ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN CINEMAS 10.5 0,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10
MIRAJ CINEMAS ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20
ASIAN CINEMAS హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
సినీటౌన్ ఎ/సి మియాపూర్ 11.15,6.15 PM
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM
షా ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

PAID PREVIEW SHOWS AT TOMORROW



తారకరామా 70 ఎంఎం కాచిగూడ 8.45PM
శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 9.00PM

రామకృష్ణ ఎ/సి - అబిడ్స్ 9.00PM
భ్రమరాంబ - కూకట్‌పల్లి 9.00PM
అలంకార్ - లంగర్‌హౌజ్ 9.00PM
BRహైటెక్ - మాదాపూర్ 9.00PM

వైజయంతి - నాచారం 9.00PM
విమల్ ఎ/సి - బాలానగర్ 9.00PM
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 9.00PM
SVC **మహాలక్ష్మి** - కొత్తపేట 9.00PM

ASIAN 9.40, 10.00PM
మూసాపేట్ 9.00,9.20PM
ASIAN కూకట్‌పల్లి 9.55PM
ASIAN 9.50,10.05PM
ASIAN RADHIKA - కాప్రా 9.50PM
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 8.45PM
ASIAN - చింతల్ 8.45PM
PRASADS 10.00,10.15,10.30,10.45PM
BIG SCREEN: 10.45PM
PVR 10.10,10.20,10.50PM

PVR 11.05,11.10PM
PVR 10.20,10.40PM
PVR 10.00,10.30,10.40,10.50,11.00
INOX 9.40,10.00PM
INOX 9.40,10.00PM
BIG Cinemas 10.20,10.30PM
BIG Cinemas శామీర్‌పేట్ 10.30PM
Cinépolis 9.40,10.15,11.00PM
Cinépolis 9.45,10.30,10.00PM
Cinépolis 9.30,10.10,10.45

TIVOLI 10.00,10.15,10.20,10.30PM
Cine Planet 9.50,10.00PM
10.30,11.00PM
8.45,9.00PM
MULTIPLEX 10.15,10.30PM
ASIAN - 9.50PM
GEETHA ASIAN నిజామాబాద్ 9.50PM
SVC కరీంనగర్ 9.00PM
10.00,10.10PM

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - అమీర్‌పేట్ | ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్

విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
ASIAN **శ్రీదేవి** ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN **గీతా** ఎ/సి - నిజామాబాద్

త్వరలో: వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ, వెంకటేశ్వర - తిరుమలగిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00

PRASADS 9.15,10.00,10.40,1.00,4.00,7.00,10.30
తమిళ్: 10.45,1.15,7.15, బిగ్ స్క్రీన్: 9.15PM
PVR మాదాపూర్ 10.20,11.35,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ 10.15,1.00,7.25,11.00
PVR పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.30
PVR 10.00,11.05,1.10,1.40,4.20,5.10,7.30,10.40, తమిళ్: 4.00PM
INOX బంజారాహిల్స్ 10.00,11.15,12.45,4.10,6.50,10.10
INOX 10.20,12.40,3.40,4.45,6.40,10.20
Cinemas AMEERPET అమీర్‌పేట్ 10.40,1.40,4.20,7.50,10.40
Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40,10.40

Cinépolis 10.20,4.30,10.40, తమిళ్: 1.25,7.35
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,5.25
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,8.00
TIVOLI సికింద్రాబాద్ 10.40,1.30,4.25,7.25
Cine Planet - కొంపల్లి 10.30,1.20,7.40,10.20
దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,10.20
ఎ/సి -ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
ASIAN - కూకట్‌పల్లి 10.40,4.35,7.35,10.20

ASIAN - అత్తాపూర్ 10.30,1.25,4.35,7.00,10.30
ASIAN RADHIKA రాధికా - కాప్రా 10.50,4.30,10.30
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.30,6.30,9.30
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.10,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.35,4.35,10.30
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- వరంగల్ 11.30,3.00,6.30,9.30

MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.45AM, 7.30PM
SVC మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

ఒక్క రోజు మాత్రమే:

సత్యం - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	మనోజ్ ఎ/సి - దేవరకొండ	కేజేఆర్ ఎ/సి - భువనగిరి	సాయికృష్ణ ఎ/సి - పరిగి
కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం	సాయికృష్ణ ఎ/సి - కోదాడ	రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	వెంకటేశ్వర - తిరుమలగిరి
వెంకటేశ్వర - నల్గొండ	శాంతి ఎ/సి - కామారెడ్డి	శాంతి ఎ/సి - మరిపెడ	రఘు పిక్చర్స్ ప్యాలెస్ - చర్ల

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



వెంకటరమణ మెగాప్లెక్స్ ఎ/సి కాచిగూడ
INDIRA రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDIRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా ఎ/సి - జహనుమా
ప్రియా 70 ఎ/సి - మల్లేపల్లి
శ్రీసాయిరాజా - ముషీరాబాద్
యాదగిరి - సంతోష్‌నగర్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.00,2.30,5.00,10.45
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20

సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM

సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్


హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరజ్ సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00


అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAKSHMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FORUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR CENTRAL MALL పంజాగుట్ట - 12.00,4.10
PVR FORUM MALL 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

హలో..హలో..

కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

ఇంటర్వ్యూ

సోయాలో సస్యరక్షణ చర్యలు తప్పని సరి



మహేందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, బాల్కొండ

ఆంధ్రజ్యోతి: వర్షాకాలంలో సోయా పంటలను ఆశించే చీడ పీడలు ఏవి?వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమి?

ఏవో: ప్రస్తుతం సోయాను లద్దె పురుగు, కాండం తొలుచు ఈగ, పల్లాకు తెగుళ్ల పంటను ఎక్కువగా ఆశిస్తాయి.

ఆంధ్రజ్యోతి: లద్దె పురుగు సోకిన పంట ఏవిధంగా గుర్తించవచ్చు? దీని నివారణకు తీసుకోవాల్సి చర్యలు ఏమి?

ఏవో: లార్వా దశలో ఉన్న లద్దె పురుగులు సాయంత్రం నుంచి ఉదయం వరకు ఆకు పత్రహరితాన్ని తినడం వల్ల రంధ్రాలు ఏర్పడుతాయి. దీని నివారణకు ఎకరాకు మోనోక్రోటోపాస్ 500 మి.లీ, బెల్లం కిలో, 5 కేజీల తవుడును నీటిలో కలిపి పిచికారి చేయాలి.

ఆంధ్రజ్యోతి: కాండం తొలుచు ఈగ సోకినప్పుడు పంట ఎలా నశిస్తుంది? నివారణకు చర్యలు ఏవి?

ఏవో: పురుగు కాండంలోనికి ప్రవేశించి, గుజ్జును తినడం వల్ల మొక్క పూర్తిగా ఎండి పోతుంది. నివారణకు ఎకరానికి 300 గ్రా. ట్రైడోకార్బ్, 400 మి.లీ, ట్రైజోపాస్, 300 గ్రా. ఎసిఫేట్‌ను చల్లాలి.

ఆంధ్రజ్యోతి: పల్లాకు తెగుళ్ళు సోకిన పంట ఏవిధంగా మారుతుంది?నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమి?

ఏవో: వైరస్ వల్ల ఈ తెగుళ్ళు సోకుతుంది. తెగుళ్ళ సోకిన పంట ఆకులు పసుపు రంగులోకి మారుతాయి. గమనించిన వెంటనే మొక్కను తొలగించాలి.

లెన్స్ స్టోరీ

స్త్రీ శక్తి భవనం పూర్తయ్యేదెన్నడో?



బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలో 8 ఏళ్ల క్రితం రూ. 25 లక్షలతో నిర్మించతలపెట్టిన స్త్రీ శక్తిభవనం ఎప్పుడు పూర్తవుతుందోనని మహిళలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. భవనం పూర్తయితే ఉపాధి హామీ కార్యాలయంతో పాటు మహిళా సమాఖ్యకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భవన నిర్మాణం చేపట్టారు. కానీ ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని మహిళలు కోరుతున్నారు.

గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

- వీధుల్లో ప్రవహిస్తున్న మురికి నీరు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

బాల్కొండ: ముప్కాల్ మండలంలోని గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. డ్రైనేజీల నిర్మాణం చేపట్టకపోవడం, కాలువలు కట్టకలేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. దీంతో గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ముప్కాల్, రెంజర్ల, వేంపల్లి తదితర గ్రామాల్లో మురుగు నీరు రోడ్లపైనే ప్రవహించినా అటు వైపు ఎవరూ కన్నెత్తి చూడడం లేదని ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం కావడంతో గ్రామాల్లోని వీధుల్లో మురుగు నీరు చేరి పందులు, దోమల సంచారం ఎక్కువైందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రోగాల వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఫిర్యాదులు చేసినా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ముప్కాల్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఏళ్లు గడుస్తున్నా కనీస వసతులు లేవని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో అంతర్గత రోడ్లు లేక వర్షాకాలంలో కాలనీలో ఎటు చూసినా బురదమయంగా దర్శనమిస్తోంది. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాలకుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని కాలనీ వాసులు వాపోతున్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం రూ. 46.20 లక్షలు, మంచి నీటి ట్యాంకు నిర్మాణం, పైప్ లైన్ ఏర్పాటు కోసం రూ. 86.12 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం మెటల్ నాసిరకంగా ఉందని కాలనీ వాసులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కాలనీలో అంతర్గత రోడ్లు లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురికి నీరు రోడ్లపై పారుతోంది. కాలనీలో మంచి నీటి ట్యాంకు నిర్మాణం చేపట్టి అలంకార ప్రాయంగా వదిలేశారు. అక్కడక్కడా నిర్మించిన మురికి కాలువల నుంచి పూడిక తీయక పోవడంతో ఇళ్ళ ముందు నీరు చేరి దుర్వాసన వెదజల్లుతోంది. వేంపల్లిలో ఎస్సీ కాలనీలో రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీ అస్థవ్యస్థంగా తయారైంది. మురికి నీరు రోడ్డుపై పారుతోంది. రెంజర్లలో ఇందిరమ్మ కాలనీలో ఎక్కడి సమస్యలు అక్కడే అన్న చందంగా తయారైంది. మురికి కాలువలు లేక ఇళ్ల నుంచి వచ్చే నీరు రోడ్ల వెంబడి పారుతోంది. పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

జర దేఖో!!



రెంజర్లలో పేరుకుపోయిన మురుగు నీరు



కచ్చ డ్రైనేజీ ఇలా..

కాలనీలో సమస్యలు పరిష్కరించాలి..



ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను అధికారులు స్పందించి పరిష్కరించాలి. కాలనీలో రోడ్లు, మురికి కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. కాలనీలో మురికి కాలువలు లేక నీరు రోడ్ల పైకి వస్తోంది.వర్షాకాలంలో పందులు, దోమలు ఎక్కువగా సంచరించడంతో రోగాల బారిన పడుతున్నాము. పడకుండా తగు చర్యలు తీసుకోవాలిమంచి నీటి ట్యాంకు పనులు పూర్తి చేసి నీటి సరఫరా చేయాలి.

- వేంపల్లి గంగారాం, ముప్కాల్

మంచినీటి ట్యాంకును వినియోగంలోకి తేవాలి..



మూడేళ్ల క్రితం నిర్మించి వదిలేసిన మంచి నీటి ట్యాంకును వినియోగంలోకి తెచ్చి తాగు నీటిని సరఫరా చేయాలి. ట్యాంకు, పైప్‌లైన్ కోసం రూ. 86.12 లక్షలతో చేపట్టిన పనులు అసంపూర్తిగానే వదిలేశారు. ప్రస్తుతం కాలనీలో నీటి సమస్య ఉంది. కాలనీలో 100 మంది కుటుంబాలు గృహాలు నిర్మించుకుని నివసిస్తున్నాము. మురికి నీరు చేరడంతో కుంటలను తలపిస్తున్నాయి. అధికారులు స్పందించి కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి.

-గడ్డం నర్సింగ్‌దాస్,

గణేష్ ఉత్సవాలకు మండపాలు సిద్ధం

ఏర్గట్ల: వినాయక చవితి వేడకులకు మండలంలోని ఆయా గ్రామాల్లో చరుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 25న వినాయక చవితి సర్వదినం సందర్భంగా వినాయకుడికి భక్త కమిటీలు ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయాల వద్ద పదిళ్ళను సిద్ధం చేస్తున్నారు. యువకులు కమిటీలుగా ఏర్పడి ఉత్సవాలను నిర్వహించేందకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో దాదాపుగా ఏడెనిమిది చోట్ల విగ్రహాలను ప్రతిష్టించేందుకు సన్నద్ధ మవుతున్నారు. పలు గ్రామాల్లో ఆరు నుండి 12 అడు గుల గణనాథుని విగ్రహాలను ప్రతిష్టిం చేందుకు ఇప్పటికే ఆర్డ ర్లు కూడా ఇచ్చేశారు. గ్రామాలకు సైతం పాకిన లడ్డూ సంస్కృతిలో భాగంగా లడ్డూలను వినా యకుడి చేతిలో ఉంచేందుకు స్వీట్‌స్టాల్స్‌సకు ఉత్సవ కమిటీలు ఆర్డర్లు ఇచ్చాయి.

ప్రపంచాన్ని పట్టి పీడిసుతన్న అతి పెద్ద సమస్య పర్యావరణ కాలుష్యం. సమస్త జీవరాశిపై ఈ సమస్య ప్రభావం చూపుతుంది. సకల విఘ్నాలను తొలగించే గణనాథుడి ప్రతిమల తయారీకి కృత్రిమ రంగులను వినియోగిస్తున్నారు. నిమజ్జనం అనంతరం ఇవి కాలుష్య కారకాలుగా మారి ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. దీని నివారణకు మట్టిగణపతయ్యలే వేలంటున్నారు పర్యావరణవేత్తలు.

బ్రహ్మ, విష్ణు ,శివ స్వరూపం...

మృత్తిక అంటే మట్టి. మట్టిని బ్రహ్మ, విష్ణు,శివ స్వరూపంగా భావిస్తారు. స్వచ్ఛమైన బంక మట్టితో తయారు చేఇసన గణనాథులను పూజిస్తే సర్వపాపాలు హరిస్తాయని, అది పుణ్య ప్రథమని వేదాలు, పురాణాలు ఘోషిస్తున్నాయి. రసాయనిక పదార్థాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలతో పర్యావరణానికి విఘ్నాలు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎక దంతుడికి జై కొడదాం.. అనే నివాదం మార్మోగుతుంది.

చిన్న ప్రతిమలే మేలు: బంకమట్టితో తయారైన విగ్రహాలను నిమజ్జనం చేస్తే అవి త్వరగా నీటిలో కలసి పోతాయి. ఇబ్బందులు తలెత్తవు.బంకమట్టి నీటి స్వచ్ఛతను పెంచేందుకు దోహదం చేస్తుంది. పర్యావరణానికి మట్టి విగ్రహాలు ఎంతో ఉత్తమం.ఇళ్లలో ప్రతిష్టించే చిన్న చిన్న ప్రిగహాలతో పాటు మండపాల్లో ప్రతిష్టించే భారీ విగ్రహాల వరకు మట్టి గణపతినే ఏర్పాటు చేసుకోవాలి.



ఏర్గట్లలో గణేష్ ఉత్సవాలకు ఏర్పాటు చేసిన మండపం



మట్టి గణేష్ విగ్రహం

మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన లెక్చరర్‌లు

మోర్తాడ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి లెక్చరర్‌లు నిరసన తెలిపారు. ఆల్ ఇండియా యూనివర్సిటీ, కాలేజి టీచర్స్ అసోసియేషన్ ఆదేశాల మేరకు అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. యూజీసీ 7వ పే కమీషన్ చేస్తున్న ఆలస్యానికి నిరసన పై సంస్థల పిలుపు మేరకు నిరసన తెలియజేశామని అన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా సాధ్యమైనంత త్వరలో 7వ పే కమీషన్ అమలు చేయాలని లెక్చరర్‌లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి పెద్దన్న, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, లెక్చరర్‌లు డీకె రాజు, డి రవీంధర్, నాగజ్యోతి, రేఖ, భ్యాల, టి పద్మలు పాల్గొన్నారు.

'బీడీ కార్మికుల పిల్లలు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలి'

భీమ్‌గల్ : భీమ్‌గల్ బీడీ కార్మికుల ఆసుపత్రి పరిధిలో గల వివిధ మండలాలకు చెందిన బీడీ కార్మికులు తమ పిల్లల ఉపకార వేతనాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయించాలని డాక్టర్ ఉదయ్‌రాజ్ తెలిపారు. 2017-18 విద్యాసంవత్సరం కోసం ఉపకార వేతనాలు పొందేందుకు సెప్టెంబర్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒకటి నుంచి 10వ తరగతి లోపు చదివే విద్యార్థులు సెప్టెంబర్ 30 నాటికి, ఇంటర్ , డిగ్రీ చదివే విద్యార్థులు అక్టోబర్ 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఏదైనా బ్యాంక్‌లో ఖాతా కలిగివుండాలని, ఆధార్ అనుసంధానం కలిగివుండాలని తెలిపారు. మిగితా వివరాల కోసం భీమ్‌గల్ పట్టణంలోని బీడీ కార్మికుల ఆసుపత్రిలో సమాచారం తెలుసుకోవాలని డాక్టర్ విజయ్‌రాజు తెలిపారు.

ఐటీఐలో రెండో విడత అడ్మిషన్లు ప్రారంభం

భీమ్‌గల్: భీమ్‌గల్ మండల కేంద్రంలోని ఐటీఐ కళాశాలలో రెండో విడత అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాస్‌రావు తెలిపారు. మంగళవారం నుంచి ప్రారంభమయిన అడ్మిషన్స్ ఈ నెల 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ,ఇతర వివరాల కోసం భీమ్‌గల్ ఐటీఐ కళాశాలలో ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని తెలిపారు.

తాళ్లరాంపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

ఏర్గట్ల: మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో నవ్య భారతి పాఠశాల మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని మహేశ్వరీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తక్ష పిల్లల దావఖానవారి ఆధ్వర్యంలో డాక్టర్ అశ్విన్ కుమార్, డాక్టర్ విశ్వనాథం గ్రామంలోని ప్రజలకు, పాఠశాలలో చదువుత్ను విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల ప్రభాకర్, నవ్యభారతి కరస్పాండెంట్ ప్రభు స్వామి పాల్గొన్నారు.

హలో..హలో..

వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

15 నెలలు గడిచినా పూర్తికాని అదనపు తరగతి గదులు

జర దేఖో!!

వేల్పూర్ : పలు సభలలో సీఎం కేసీఆర్ నోట వింటున్న వేల్పూర్ మండలం మోతె గ్రామ ఉన్నత పాఠశాలలో నిర్మింస్తున్న అదనపు తరగతి గదులు పునాదు పిల్లర్ల వరకే పరిమితమయ్యాయి. 2వ విడత హరిత హారంలో బాగంగా సీఎం కేసీఆర్ మోతె గ్రామానికి వచ్చినప్పుడు ఉన్నత పాఠశాలకు అదనంగా ఆరు తగరతి గదులను మంజూరు చేశారు. సర్వశిక్షా అబియాన్ పథకం కింద రూ. 41లక్షలతో నిర్మించనున్న ఆరు గదులకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి 15 మే 2016న శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు 15 నెలలు గడిచిపోతున్నప్పటికి కేవలం పునాది, పిల్లర్ల వరకు మాత్రమే నిర్మించి వదిలేశారు. దీంతో విద్యాబోధనలో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. దేవుడు వర మిచ్చినా పూజారి కరుణిచడు అన్న చందంగా ఉంది. ఈ తరగతి గదుల నిర్మాణ పనుల తీరు సీఎం మంజూరు చేసిన పనులే ఈ విధంగా ఉంటే ఇక ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు మంజూరు చేసిన



మోతె గ్రామ హైస్కూల్‌లో పునాది, పిల్లర్ల వరకే పరిమితమైన తరగతి గదుల నిర్మాణం

పనుల తీరు ఏ విధంగా ఉంటుందో అర్థం చేసు కోవచ్చు. కూర్చోని వివిధ ఆటలు ఆడుకోవడానికి గేమ్స్ గది, ప్రొజెక్టర్ గది, కంప్యూటర్ గదులు లేకపో వడంతో తరగతి గదులనే వాటి కేటాయించారు. దీంతో పాఠాలు బోధించేందుకు గదుల కొరత కొంత ఏర్పడటంతో విద్యార్థులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు.



15 నెలల క్రితం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన శిలాఫలకం

నిర్ణీత సమయానికి గదుల నిర్మాణం పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలిపోయాయి. ఈ ఆరు గదుల నిర్మాణాలు పూర్తయితే విద్యాబోధనకు గదుల కొరత పూర్తిగా తీరుతూ విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది. ఇకనైనా గదుల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసివిద్యార్థులఇబ్బదులు తొలగించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

అదనపు తరగతి గదుల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి..



తరగతి గదుల కొరత వల్ల విద్యార్థులందరం పాఠాలు చేర్చుకోవడంలో కొంత ఇబ్బందులకు గురవుతున్నాం. ఉన్న గదులు విశాలంగా లేకపోవడంతో ఒకరినొకరం దగ్గరగా ఆనుకొని కూర్చొంటూ ఇబ్బందితో విద్యను అభ్యసిస్తున్నాం. కొత్తగా నిర్మిస్తున్న గదులు త్వరగా పూర్తి చేస్తే విద్యా బోధనతో పాటు తమకు అన్ని విధాల సౌకర్యంగా ఉంటుంది.

- రాజశేఖర్, పదో తరగతి విద్యార్థి, మోతె

తరగతి గదుల కొరత తీర్చాలి..



పాఠశాలలో విద్యార్థులకు సరిపడు తరగతి గదుల కొరత ఉంది. దీంతో పాఠాలు నేర్చుకుంటున్నా సమయంలో కొంత ఇబ్బంది పడుతున్నాం. దీంతో ఉపాధ్యాయులు బోధించే పాఠాలు వినడంతో చాలా వరకు అసౌకర్యానికి గురవుతున్నాం. తమ బాధలు అర్థంచేసుకున్న సీఎం కేసీఆర్ మంజూరు చేసిన ఆరు గదుల నిర్మాణ పనులు ఎందుకు పూర్తి చేయడంలేదో తమకు అర్థం కావడం లేదు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి గదుల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి చదువు కొనడానికి సౌకర్యం కల్పించారు.

- వినయ్, పదో తరగతి, మోతె

భీమ్‌గల్‌లో పారిశుధ్య పనుల ప్రారంభం

భీమ్‌గల్: భీమ్‌గల్ మండల కేంద్రంలో డ్రైనేజీలు పూర్తిగా నిండిపోవడంతో కాంట్రాక్ట్ కార్మికుల చేత డ్రైనేజీలను తీయి సున్నట్లు సర్పంచ్ రవీనాయక్ తెలిపారు. పట్టణంలోని ప్రధాన మురికి కాలువలు, మురికి, మట్టితో నిండిపోయి ఇబ్బందులు ఎదురవుతున్న పారిశుధ్య సమస్య ఎదురవుతుందని ఇందుకు గాను ప్రత్యేక కాంట్రాక్ట్ కార్మికులను వీరితో పాటు ఎంపీటీసీ బొదిరె గంగారాం, వార్డు సభ్యురాలు చెక్కల లక్ష్మీ, జీపీ సిబ్బంది ఉన్నారు.

కస్తూర్బాగాంధీ పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో



కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేస్తున్న డీఈవో రాజేశ్

మెండోర : మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలను మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి రాజేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో పాఠశాలల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై అడగగా విద్యార్థులు సౌకర్యాలు చాలా సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెండోర మండల ప్రతేకాధికారి ఎస్. పద్మ, సీఆర్పీ బాల్‌రాజ్, స్థానిక టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్ ఆదేశించారు. మంగళవారం ముప్కాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలో నూతనంగా పాఠశాలను ప్రారంభిస్తున్నందున విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి వినోద, సీఆర్పీ బాల్‌రాజ్, బోధనా సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

మండలంలో ఘనంగా అన్నదాన సత్రాలు

మెండోర: ఎడ్ల పొలాల అమావాస్యను పురస్కరించుకొని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన సత్రాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ మాసంలో ఉపవాసలతో ఉండి మంగళవారం సత్రాలతో ఉపవాసాలను ముగించారు. మండలంలో మెండోర, కోడిచర్ల, సావెల్ గ్రామాల్లో మహా అన్నదాన సత్రాన్ని విజయవంతంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సోన్‌పేట్ గంగపుత్ర నూతన కార్యవర్గం ఎన్నిక

మెండోర : మండలంలోని సోన్‌పేట్ గ్రామంలో గంగాపుత్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘము నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగాపుత్ర సంఘ భవనంలో జరిగిన గంగాపుత్ర మత్స్యకారుల సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి దినేష్ బాబు, ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోపారం, హనుమాండ్లు, ఉపాధ్యక్షుడిగా తోపారం నర్సయ్య, కార్యదర్శిగా లోపారం నారాయణ, డైరెక్టర్లుగా తోపారం సురేందర్ , తోపారం చిన్న లింగం, తోకల నారాయణ, తోపారం శంకర్, నారాయణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజా బహద్దూర్ వెంకటారామారెడ్డి జయంతి

మెండోర : మండల కేంద్రంలో శ్రీరాజ బహదూర్ కొత్వాల్ వెంకట రామారెడ్డి 149 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సామెరుగు గురడి రెడ్డి సంగము సభ్యులు వెంకట రామారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురడ్డిరెడ్డి సంఘ సభ్యులు, యువజన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ కంటి శిబిరం విజయవంతం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి శిబిరం విజయవంతం అయింది. గ్రామాల్లో ఉచితంగా లయన్స్ నిర్వహించే కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పోశెట్టి, సభ్యులు చాకు లింగం, పెండం జీవన్, కిషన్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటించాలి'

మెండోర: సెప్టెంబర్ 17 రాచరిక పాలనా నుంచి విముక్తి కలిగిందని ఆ రోజును ప్రభుత్వం విమోచన దినంగా ప్రకటించాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పల్లె లింగారెడ్డి అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పల్లె లింగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ నాయకులు తహసీల్దార్ జయంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షుడు కొత్తింటి సాయరెడ్డి, సెక్రటరీ సామదేవేందర్, బీజేపీ సీనియర్ నాయకులు దేవేందర్, ముత్యంపాల్గొన్నారు.

కాపు కల్యాణ మండప నిర్మాణానికి 50 లక్షల నిధులు

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని కాశి హనుమాన్ మున్నూర్ కాపు కల్యాణ మండప నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి 50 లక్ష రూపాయల ప్రొసిడింగ్ కాపీని మున్నూర్ కాపు సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూర్ కాపు సంఘ సభ్యులు జాగిర్దార్ శ్రీనివాస్,రాజన్న, కలిగోట లక్ష్మీనారాయణ ,టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యార్థినులకు లయన్స్ నోట్ పుస్తకాల పంపిణీ

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పోశెట్టి, చాకు లింగం, ఓ.రమేష్, వెంగయ్య, కిషన్, ప్రతాప్‌రెడ్డి, పాఠశాల ప్రత్యేక అధికారిణి వినోద, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో కొనసాగుతున్న ఎంఆర్ టీకాల కార్యక్రమాలు



బాల్కొండలో విద్యార్థులకు ఎంఆర్‌టీ కాలను వేస్తున్న వైద్యసిబ్బంది

బాల్కొండ: పిల్లల రోగనిరోధక శక్తిని పెంచి, వ్యాధులు ప్రభలకుండా ప్రభుత్వం మీజిల్స్, రూబెల్లా నివారణ కోసం ప్రభుత్వం వ్యాక్సినేషన్ చేపడుతుందని వైద్యాధికారులు అన్నారు. బాల్కొండ మండలం చిట్టాపూర్ ప్రేమ్‌నగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల, మండల కేంద్రంలోని మధర్‌థెరిస్సా, శ్రీ వెంకటేశ్వర పాఠశాలలో వైద్యాధికారులు ఎంఆర్ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో చిట్టాపూర్ సర్పంచ్ తలారినర్సు గంగాధర్, ఉపసర్పంచ్ సాయన్న, ఎంపిటీసి హిమబిందు, హెల్త్ సూపర్ వైజర్ శంకర్, పాఠశాల కరస్పాండెంట్ రామలక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, నర్సింహారెడ్డి, చిట్టాపూర్ పాఠశాల చైర్మన్ ఎఎన్ఎం సరోజ, హెచ్‌ఎంలక్ష్మణ్, టీచర్లు రమణాచారి, అంగన్‌వాడీ కార్యకర్త సంధ్యారాణి, ఆశావర్కర్ అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండల గ్రామాలలో ఎంఆర్ టీకాల కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగా జాన్కంపేట్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రాలలో మంగళవారం ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్తలు విజయలక్ష్మీ, కమల, అంగన్‌వాడీ టీచర్ పుష్పలతలు చిన్నారులకు తట్టు, రూబెల్లా వ్యాధి రాకుండా ఉండేందుకు ఎంఆర్ టీకాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండలంలోని దోన్కల్ గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది తట్టు, రుబెల్లా టీకాలు ఇచ్చారు. 9 నెలల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి తల్లిదండ్రులు టీకాలు వేయించాలని వైద్య సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

మెండోర : చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి వారిని వ్యాధుల నుంచి విముక్తి చేయాలని ఎంపీటీసీ సుల్తానా బాబా అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్, సిబ్బంది మారుతి చిన్నయ్య, హెచ్‌ఎం ప్రశాంత్ , ఏఎన్ఎం భారతి, అంగన్‌వాడీ టీచర్ స్వప్న, ఆశ వర్కర్ సోని తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన్ తండాలో ధ్రువీకరణ విత్తనంపై అవగాహన

భీమ్‌గల్: భీమ్‌గల్ పట్టణ శివారులోని సుదర్శన్ తండావద్ద ధ్రువీకరణ విత్తనం పై డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్‌లు సౌమ్య, పల్లవిలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ మండల వ్యవసాయశాఖ అధికారిణి శృతి, ఏఈవో సాయిరాం పాల్గొన్నారు.

నవోదయకు బషీరాబాద్ విద్యార్థి ఎంపిక

కమ్మర్‌పల్లి: మండంలోని బషీరాబాద్ ప్రాథమిక పాఠశాలకు చెందిన దోన్‌పాల రుచిత్ నిజాంసాగర్‌లోని జవహర్ నవోదయకు ఎంపికయినట్లు పాఠశాల ప్రాధానోపాధ్యాయులు ఎస్ రాజేశ్వర్ తెలిపారు. కాగా తమ పాఠశాలలకు చెందిన ఏ హన్సికతో పాటు మరో 10 మంది విద్యార్థులు రెసిడెన్సియల్ పాఠశాలలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగన ఒక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ జమునదేవేందర్, ఎంపీటీసీ శ్రీరాముల విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు సభ్యులు ఆశన్న, లింగన్న, ఎస్ఏసీ వైస్ చైర్మన్ సౌజన్య, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, శంకర్‌గౌడ్ తదితరలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అమ్మఒడి ఆర్థిక సహాయం

కమ్మర్‌పల్లి: మండంలోని కోనాసముందర్ గ్రామానికి చెందిన కస్తూరి రమేష్ మరణించాడంతో ఆయన కుటుంబానికి మంగళవారం గ్రామానికి చెందిన అమ్మఒడి స్వచ్ఛంద సంస్థ 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆందించింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడిస్వచ్ఛంద సంస్థ సమనవ్యకర్త సీహెచ్ మారుతి, సభ్యులు గాండ్ల గంగారెడ్డి,సూర సంతోష్, సంజీవ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ

Panditi Meenakshi Pavan
Senior Faculty



Competitive Exams Special

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?

ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాఠ్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
   ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
   ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
   బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
   సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
   డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
   ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
   ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
   బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
   సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
   డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
   ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
   సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
   ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
   ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
   సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
   ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
   బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
   సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
   డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
   ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
   సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
    ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
    డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
    ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
    సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
    ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
    సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
    ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
    సి) ఎం.సి.చాగ్లా
    డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
    ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
    సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
    ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
    ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
    ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
    ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
    సి) సిక్కిం డి) అస్సోం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
    ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
    బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
    సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
    డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
    ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
    ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
    ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
    సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
    ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
    ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
    ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
    ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
    ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
    బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
    సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
    డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
    ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
    ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
    బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
    సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
    డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
    ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
    ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
    ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
    ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
    సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
    ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
    సి) విద్య హక్కు
    డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
    ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
    ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
    ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
    ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
    ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
    బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
    సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
    ఎ) రూ.500 బి) రూ.1000
    సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
    ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
    బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
    సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
    ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
    సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
    ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
    బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
    సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
    డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
    ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
    ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
    సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
    ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
    ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
    ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

విశ్వవిద్యాలయంలో అధ్యాపకుల ధర్నా



రిజిస్ట్రార్ విద్యావర్ధినికి వినతిపత్రం అందజేస్తున్న అధ్యాపకులు

డిచ్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం ఏడో వేతన సంఘం సిఫారసులను అమలుచేయాలని కోరుతూ మంగళవారం టీయూలో అధ్యాపకులు ధర్నా నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి ఆర్ట్స్ కళాశాల నుంచి ర్యాలీగా వెళ్లి పరిపాలనా భవనంలో రిజిస్ట్రార్ విద్యావర్ధినికి వినతిపత్రం అందజేశారు. వేతన సంఘం సిఫారసులకు అనుగుణంగా యూజీసీ నియమించిన చవాన్ కమిటీ సూచించిన వేతనాలను అమలుచేయాలని టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్ మామిడాల డిమాండ్ చేశారు. సెప్టెంబరు 5న టీచర్స్ డే సందర్భంగా అధ్యాపకులు ఆందోళనలు నిర్వహించి అరెస్టులకు సిద్ధం కావాలని టూటా పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్.లక్ష్మణచక్రవర్తి, సత్యనారాయణచారి, అత్తర్‌సుల్తానా, భూమయ్య, సంపత్‌కుమార్, నందిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

● సహాయ ఆచార్యులకు గవర్నింగ్ బాడీలో స్థానం కల్పించాలి..

టీయూ పరిధిలోని వివిధ కళాశాలల గవర్నింగ్ బాడీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు 40 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు రిజిస్ట్రార్‌కు వినతిపత్రం సమర్పించారు. కళాశాలల తనిఖీలకు వెళ్లే యూనివర్సిటీ బృందాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ త్రివేణి మాట్లాడుతూ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎంతోకాలంగా తమకు గవర్నింగ్ బాడీ, తనిఖీ బృందాల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయంలో వీసీ సానుకూలంగా స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జమీల్, సాయిలు, హతీక్, సుల్తాన్ గోరి, అధ్యాపకులు ఉన్నారు.

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న వరద

● 1067 అడుగులకు చేరిన నీటిమట్టం ● మహారాష్ట్ర నుంచి 68వేల క్యూసెక్కుల వరద నీరు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టులో నీటిమట్టం పెరుగుతుంది. మహారాష్ట్రలో కురిసిన వర్షాలకు ఈ వరద వస్తుంది. మహారాష్ట్రలోని విష్ణుపురి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసి 26వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. వీటితోపాటు అందూరా, బాలేగాం ప్రాజెక్టుల నుంచి కూడా వరద వస్తుండటంతో ప్రాజెక్టులో నీటిమట్టం పెరుగుతుంది. ఎస్సారెస్పీ మంగళవారం సాయంత్రం సమయానికి 1067.20 అడుగుల నీటి మట్టానికి చేరుకుంది. ప్రాజెక్టులోకి 68వేల క్యూసెక్కుల నీరు వస్తుంది. ప్రాజెక్టులో 24.5 టీఎంసీల నీరు చేరింది. ఎస్సారెస్పీ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా, ప్రాజెక్టులో 90 టీఎంసీల సామర్థ్యం ఉంది. ప్రాజెక్టులోకి మరో రెండు టీఎంసీల వరకు నీరొచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలోని మంజీరా వరద ఉధృతి మాత్రం తగ్గింది. మహారాష్ట్ర నుంచి మాత్రమే ఈ వరద కొనసాగుతుంది. రెండు రోజుల పాటు జిల్లాతోపాటు నిర్మల్ జిల్లాలో కురిసిన వర్షంతో ఎస్సారెస్పీకి వరద నీరు వచ్చింది. మళ్లీ భారీ వర్షాలు కురిస్తే మహారాష్ట్ర నుంచి ఈ దఫా ఎక్కువ వరద వచ్చే అవకాశముందని ఎస్సారెస్పీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఎస్సారెస్పీకి ఎగువనున్న అందూరా, బాలేగాం, విష్ణుపురి ప్రాజెక్టులు పూర్తిగా నిండాయి. వీటిపై ఉన్న జైక్వాడ్ ప్రాజెక్టు మాత్రం నిండలేదు. ఆ ప్రాజెక్టు నిండితే మరింత ఎక్కువగా వరద వస్తుందని ఎస్సారెస్పీ అధికారులు పేర్కొంటున్నారు. ఈ వరద మరో మూడు రోజులపాటు కొనసాగే అవకాశమున్నట్లు అంచనా వేస్తున్నారు. వరద కారణంగా ఎస్సారెస్పీలో నీటిమట్టం పెరుగుతుండటంతో రైతుల్లో కూడా ఆశలు పెరుగుతున్నాయి. ప్రాజెక్టులో నీటిమట్టం 30 టీఎంసీలు దాటితే ప్రభుత్వం ఒకటి, రెండు తడులకు ఖరీఫ్ పంటల కోసం నీటిని విడుదల చేసే అవకాశముంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలపైనే నీటి విడుదల ఆధారపడి ఉంది. కురిసిన వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి గడిచిన మూడు రోజుల్లో మొత్తం 15 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. ఎస్సారెస్పీలోకి వరద నీరు వస్తుండటంతో గేట్లను కూడా అధికారులు సరిచూస్తున్నారు. వరద భారీగా వస్తే ప్రాజెక్టు గేట్లు తెరుచుకునే విధంగా ఇప్పటినుంచే ప్రయత్నాలు చేస్తున్నారు. గేట్లకు ఆయిలింగ్‌తోపాటు గ్రీజ్‌ను కూడా పెడుతున్నారు. ప్రాజెక్టులోకి మరికొన్ని రోజులపాటు వరద ప్రవాహం కొనసాగే అవకాశముందని ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ రామారావు తెలిపారు.



కొత్త నీటితో ఎస్సారెస్పీ జలాశయం

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిరసన

● రోడ్లపై నిలిచిన నీటిలో చేపలు వదిలి నిరసన

బోధన్: బోధన్ పట్టణ శివారు నాగన్‌పల్లి వద్ద మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బోధన్ నుంచి సాలూర వరకు ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతోపాటు అడుగడుగునా గుంతలమయమై నీరు నిలిచి ఉండటంతో యూత్ కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. రోడ్లపై నిలిచిన నీటిలో చేపలను వదిలి ప్రభుత్వ తీరుపై నిరసన చేపట్టారు. రోడ్లపై గుంతల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయని, ఇది రోడ్డా? చెరువులా? అనే సందేహాలు తలెత్తుతున్నాయని విమర్శించారు. నిజామాబాద్ నుంచి షిరిడి, నాందేడ్, ఔరంగాబాధ్, ముంబాయి వంటి దూరప్రాంతాలకు వెళ్లే అంతర్రాష్ట్ర వాహనాలన్నీ ఇదే మార్గం గుండా ప్రయాణిస్తాయని, ఈ రోడ్డు దుస్థితి అధ్వానంగా మారిందన్నారు. పాలకులు, అధికారుల తీరును తప్పుబట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీధర్, అల్లె రమేష్, నరేందర్‌రెడ్డి, సిర్పా సుదర్శన్, సురేందర్, రవీందర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుణప్రసాద్, చిద్రపు అశోక్ తదితరులుపాల్గొన్నారు.



గుంతల్లో చేపలు వదులుతూ నిరసన తెలుపుతున్న యూత్ కాంగ్రెస్ నేతలు

కాస్‌బాగ్ తండాలో ఘనంగా తీజ్ పండుగ



తీజ్ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లి సమీపంలోని కాస్‌బాగ్ తండాలో తీజ్ పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ పాల్గొని మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వేడుకల్లో భాగంగా వారం రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన బుట్టలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులో నిమజ్జనం చేశారు. గిరిజన పెద్దలు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్యామ ముత్యంరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జానపద కళాకారులు ప్రభుత్వమందించే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి

● భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ



ర్యాలీలో పాల్గొన్న కళాకారులు



కళాకారుల ప్రదర్శన



కార్యక్రమంలో మాట్లాడుతున్న మామిడి హరికృష్ణ

నిజామాబాద్ కల్చరల్: తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను జానపద కళాకారులు అందిపుచ్చుకోవాలని భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జానపద జాతర-2017కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జానపద కళలకు పూర్వ వైభవం సంతరించుకుందని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడితే ఏమస్తది అనే వారికి సమాధానంగా ప్రభుత్వ గత మూడేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా పది రోజులపాటు జానపద జాతర ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. నిజామాబాద్ జానపద కళాకారులు జానపదాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడం గర్వకారణమన్నారు. ప్రభుత్వం నేరుగా కళాకారులకు ఐడీ కార్డును అందజేస్తుందన్నారు. భవిష్యత్తులో జానపద అకాడమీ ద్వారా కళాకారుల అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. డీపీఆర్వో ముర్తుజ మాట్లాడుతూ, ప్రభుత్వం తెలంగాణ ఏర్పడిన తర్వాత కళాకారుల అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, లింగం, నారాయణ, రెడ్డి, రాజయ్య, లింగన్న తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కళాకారులు ర్యాలీగా ప్రగతిభవన్‌నుంచి రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వరకు తరలివచ్చారు.

నేడు జిల్లాలో ఎంపీ కవిత పర్యటన

ఇందూరు : జిల్లాలో వివిధ అభివృద్ధి పనులను నిజామాబాద్ ఎంపీ కవిత బుధవారం ప్రారంభించనున్నారు. ఉదయం 9గంటలకు బోధన్ మండలం సాలూర గ్రామంలో మిని బస్‌స్టాండ్, లైబ్రరీ రూం, మహిళ భవనం, సీసీరోడ్లు, అంగన్‌వాడీ భవన ప్రారభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12గంటలకు బోధన్ మండల పరిషత్ సమావేశానికి హాజరవుతారు. సాయంత్రం 4గంటలకు నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. 5గంటలకు జిల్లాకేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో పద్మశాలీ సంఘ సమావేశానికి హాజరవుతారు.

6న వైఎస్ఆర్ స్మారక టోర్నమెంట్

పెద్దబజార్ : నగరంలోని కంఠేశ్వర్‌లో గల సీఎస్ఐ గ్రౌండ్‌లో ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 2వరకు 6వ వైఎస్ఆర్ స్మారక టోర్నమెంట్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జయప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2న వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని క్రిస్టియన్ కాలనీలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తె లిపారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ యువకులు వినోత్, ప్రశాంత్, సమ్‌సన్, ప్రసన్నకుమార్, రవి,జీవన్, తదితరులు పాల్గొన్నారు.

'వడ్డెరుల జనాభా ప్రకటించకపోవడంలో కుట్ర దాగి ఉంది'

నిజామాబాద్ అర్బన్: 2009 లెక్కల ప్రకారం రాష్ట్రంలో సంచార జాతుల జనాభా 35లక్షలు అని అందులో వడ్డెర్లు 20లక్షలు ఉంటారని కానీ ప్రభుత్వం మాత్రం రెండు మూడు లక్షలు అని మోసం చేస్తుందని వడ్డెర జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దండివెంకట్ విమర్శించారు. మంగళవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో వడ్డెర జేఏసీ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 25 వరకు ఇంటింటికి వడ్డెరుల సర్వే పూర్తిచేసి సెప్టెంబర్ నెల చివరిలో జిల్లాలో వడ్డెర గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు శంకర్, నాయకులు శ్రీనివాస్, వెంకట్, సాయినాథ్ పాల్గొన్నారు.

'పెన్షన్ విద్రోహ దినాన్ని జయప్రదం చేయాలి'

నిజామాబాద్ అర్బన్ : నూతన కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ సెప్టెంబర్1న జిల్లాకేంద్రంలో నిర్వహించే పెన్షన్ విద్రోహ దినాన్ని జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ పి లుపునిచ్చారు. మంగళవారం దుబ్బపాఠశాలలో పెన్షన్ విద్రోహదినం ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు బిక్షపతి, లింబగిరిస్వామి, లిం బయ్య, రాజేశ్వర్, ఆనంద్‌రావు, శోభ, కవిత, లలిత, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

దేవాలయ కొత్తపాలక మండలికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

నిజామాబాద్ కల్చరల్ : జిల్లావ్యాప్తంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని దేవాలయాలకు కొత్త పాలక మండలి ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంగళవారం రాత్రి రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన కొత్త పాలకమండలి ఏర్పాటులో జిల్లాకు 3 పాలక మండలి ఏర్పాటుకు మార్గం సుమగమం అయింది. ప్రసిద్ధ శైవక్షేత్రమైన నీలకంఠేశ్వర ఆలయం, జెండా బాలాజీమందిర్, శంభులింగేశ్వర దేవాలయాలకు నూతన పాలకమండలి ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది.

వ్యాస రచన పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ కల్చరల్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకావ్య విద్యా విషయక సేవా సమాఖ్య విద్యార్థుల నుంచి వ్యాస రచన పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కార్యదర్శి మధుసూధన్‌రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు 2వేల పదాలకు మించకుండా పేపర్‌కు ఒకవైపు మాత్ర మే వ్యాసాన్ని పూర్తి చేయాలని సూచించారు. రాసిన వ్యాసాలను సెప్టెంబర్ 2వ తేదీలోపు వినాయక్‌నగర్‌లోని బస్వాగార్డెన్ ఫ్లాట్ నంబర్ 403, వైష్ణవి రెసిడెన్సీ సంస్థ పేరుమీద పోస్టుద్వారా, నేరుగా పంపవచ్చాన్నారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు వేర్వేరుగా వ్యాస రచన పోటీలు జరుగుతాయన్నారు. వేర్వేరుగాగానే ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందివ్వడం జరుగుతుందన్నారు.

'ఫ్లెక్సీలు చింపడం అవివేకం'

నిజామాబాద్ అర్బన్: బోధన్‌లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను టీఆర్ఎస్ నాయకులు చింపడం అవివేకమని పార్లమెంట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బంటురాము అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం బోధన్‌లో ఎంపీ కవిత పర్యటన ఉన్నందున కాంగ్రెస్ ఫ్లెక్సీలు ఉంటే ఇబ్బందికరంగా ఉంటుందని టీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ఫ్లెక్సీలను చింపివేశారని ఇది రాజకీయ దిగ జారుడు తనానికి నిదర్శనమన్నారు. నగర బీసీసెల్ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

వాసవి కబ్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఇందూరు : వాసవిక్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని కోటగల్లిలో గల కళాశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదికేశవన్ ప్రారంభించారు. అనంతరం న్యూ అంబేద్కర్ భవన్‌లో ముగింపు సమావేశం నిర్వహించారు. గవర్నర్ అలిమిల్లా మనోజ్‌కుమార్, అధ్యక్షులు వలపుశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి అల్లాడి సురేశ్, కోశాధికారి బాలక్రిష్ణ పాల్గొన్నారు.త

అమృత్ పథకం ద్వారా నగరానికి రూ.32కోట్లు మంజూరు

ఇందూరు : అమృత్ పథకం ద్వారా నగరపాలక సంస్థకు రూ.32కోట్లు మంజూరు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ద్వారా ఉత్తర్వులు వెలువడ్డాయి మంగళవారం డీఎంఎ రాష్ట్ర వ్యాప్తంగా అమృత్ పథకం కింద చేపట్టే పనులకు నిధులను కేటాయిస్తూ జీవో జారీచేసింది. రూ.26 కోట్లతో సీనరేజ్ స్టోరేజ్ ట్యాంకుల నిర్మాణం, మిగత పనులకోసం రూ.4.32కోట్లు, మొత్తం రూ.30.32కోట్లు మంజూరు చేశారు. అలాగే రూ.2కోట్లతో పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయించారు. గతంలో నగరపాలక సంస్థ ద్వారా అందించిన ప్రతిపాదనలకు అనుగుణంగా మంజూరైన నిధులు అందజేశారు. వీటితో ఆయా పనులను చేపట్టనున్నారు.

'మోదీ ప్రభుత్వం క్రీడలను ప్రొత్సహిస్తోంది'



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి

పెద్దబజార్ : మోదీ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డీఎస్ఏ మైదానంలో దీన్‌దయాళ్ శతజయంతిని పురస్కరించుకుని బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఖోఖో, కబడ్డీ పోటీలను బీజేవైఎం నిర్వహించడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర నాయకులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న బీజేవైఎంకు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. నగర అధ్యక్షుడు యెండల సుధాకర్, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు న్యాలం రాజు, నగర అధ్యక్షుడు రోషన్‌లాల్‌బోర, ప్రధాన కార్యదర్శి పబ్బ సాయి ప్రసాద్, స్వామియాదవ్, కరిపెరాజు, రమేశ్, నరేశ్ పాల్గొన్నారు.

విజేతలు వీరే

జిల్లాకేంద్రంలోని డీఎస్ఏ మైదానంలో మంగళవారం కబడ్డీ పోటీలో నిజామాబాద్ మహారాణ ప్రతాప్ క్లబ్ విజేతలుగా నిలవగా, ఆర్మూర్ జట్టు విజేతగా కైవసం చేసుకుంది. జిల్లాస్థాయి టోర్నిలో బోధన్, బాన్సువాడ, ధర్పల్లి, డిచ్‌పల్లి, నిజామాబాద్, ఆర్మూర్ జట్లు నువ్వానేనా అన్నట్లు తలబడ్డాయి. సాయంత్రం జరిగిన బహుమతి కార్యక్రమానికి డిచ్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జ్ ఆనంద్‌రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. న్యాయ నిర్ణేతలు, వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్బారావ్, సాయాగౌడ్, రాజేందర్‌గౌడ్, సురేందర్ పాల్గొన్నారు.

ఘనంగా అరికెల జన్మదిన వేడుకలు



అరికెల నర్సారెడ్డికి కేక్‌ను తినిపిస్తున్న టీడీపీ నాయకులు

సుభాష్‌నగర్: టీడీపీ జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నగరంలోని ఆయన స్వగృహంలో పుట్టిన రోజుసందర్భంగా సందడి నెలకొంది. ఉదయం నుంచి అరికెల నర్సారెడ్డికి పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలపడానికి అభిమానులు, కార్యకర్తలు పోటీపడ్డారు. భారీ కేక్‌ను కట్‌చేసి నర్సారెడ్డికి తినిపించారు. మైనార్టీ టీడీపీ నాయకులు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించి అరికెల ఇంటికి చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా లోని వివిధ నియోజకవర్గాల నుంచి టీడీపీ నాయకులు భారీగా తరలి వచ్చి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గం నుంచి బీసీ జిల్లా అధ్యక్షుడు దంతాల ఆనంద్, జ్యోతి నారా యణ, రూరల్ నియోజకవర్గం నుంచి బాడ్సి గ్రామస్థులు, వర్ని మండలం నుంచి పలువురు కార్యకర్తలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నగరం టీడీపీ నాయకులు అరికెలను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి సిర్ప కిరణ్, రత్నాకర్‌గౌడ్, వినోద్, రాజమల్లు, రెంజర్ల సురేష్, మోపాల్ మండల అధ్యక్షుడు భూమయ్య, పార్టీ నాయకులు కోయేడి నర్సింలు, కృష్ణ, రవి, సంపత్, పవన్, గంగాధర్, మహిళా నాయకురాళ్లు, మైనార్టీ నాయకులు మన్నన్, హైమద్, సమీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'రాజ బహద్దుర్ వెంకటరామారెడ్డి సేవలు అభినందనీయం'

ఇందూరు : రాజాబహద్దుర్ వెంకటరామిరెడ్డి వంద సంవత్సరాల క్రితమే హైదరాబాద్‌లో రెడ్డి హాస్టల్‌ను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు ఉన్నత విద్యాను అభ్యసించడానికి తోడ్పాటునందించారని ఆయ న సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజాబహద్దుర్ వెంకట్‌రామిరెడ్డి జయంతిని నిర్వహించారు. స్థానిక గోనెరెడ్డి కల్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో రెడ్డి సంఘాల నాయకులు రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరికెల నర్సారెడ్డి, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యా సంస్థలు ప్రారంభించి పేద విద్యార్థులు చదువుకోడానికి సహకారం అందించాలన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని రెడ్డి సమాజం కులాలకు అతీతంగా అభివృద్ధి చెందేందుకు ముందుకు సాగాలన్నారు. రెడ్డి సమాజిక వర్గంలో నిరుపేదల అభివృద్ధికోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలూరు గంగారెడ్డి, డాక్టర్ బాపూరెడ్డి, ముప్ప గంగారెడ్డి, విజయ్‌పాల్ రెడ్డి, స్టార్ రాజారెడ్డి, లింగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రవీంధర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

అనాథ వృద్ధుడిని ఆసుపత్రిలో చేర్పించిన యువకులు

నిజామాబాద్ కల్చరల్ : అనారోగ్యంతో బాధపడుతున్న అనాథ వృద్ధుడిని ఇందూరూ యువత యువకులు మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. నగరంలోని పలు వీధులగుండా తిరుగుతూ అనారోగ్యానికి గురైన వృద్ధుడిని ఇందూరు యువత ప్రతినిధులు చికిత్స నిమిత్తం చేర్పించి పండ్లు, వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, శ్రీకాంత్, బిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జెండా బాలాజీ మందిర్‌లో జెండా స్థాపన

నిజామాబాద్ కల్చరల్ : ప్రసిద్ధ శ్రీవైష్ణవ క్షేత్రంగా వీరాజిల్లుతున్న జెండా బాలాజీ మందిర్‌లో వైభవంగా జెండాకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రోచ్ఛరణ మధ్య స్థాపించారు. మంగళవారం ఉదయం వంశపారపర్య అర్చకులు సంగ్వాయి వంశీకులు జెండాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నగరంలోని పలు వీధులగుండా ఊరేగింపు నిర్వహించి అర్ధరాత్రి తర్వాత అర్చకులు, జెండా బాలాజీమందిర్ ప్రతినిధులు జెండాను స్థాపించారు.

పాఠశాలల్లో మట్టి గణపతుల తయారీ

నిజామాబాద్ అర్బన్: వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ మంగళవారం పలు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయ్ స్కూ ల్‌లో, నగర శివారులోని మాధవనగర్‌లో గల ఎస్ఎస్ఆర్ డిస్కవరి అకాడమిలో, విద్యార్థులు మట్టి గణపతులు తయారు చేసి వాటిని ప్రదర్శించారు.

'కేంద్ర ప్రభుత్వ గ్రాట్యూటీని వెంటనే పెంచి మాకు వర్తింపజేయాలి'

పెద్దబజార్ : కేంద్ర ప్రభుత్వం గ్యాట్యూటీని వెంటనే పెంచి మాకు వర్తింప చేయాలని యూనిటెడ్ ఫారం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ కన్వీనర్ ఎం. వి రమేశ్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని గోదాం రోడ్డులో గ ల ఎస్‌బీఐ ఎదుట ఒకరోజు నిరవధిక సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ బోర్డులలో ఉద్యోగ డైరెక్టర్లను వెంటనే నియమించాలన్నారు. పెన్షన్ స్కీంను పెన్షన్ చట్టాలకు అనుగుణంగా వెంటనే పునరుద్ధరించాలన్నారు. బ్యాంకింగ్ పరిశ్రమలో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. గ్రాట్యూటిపై పన్నును మినహాయించాలన్నారు. ఈ శిబిరాన్ని ఎఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బోసుబాబు, ఎస్‌బీఐ కార్యదర్శి టి.శ్రీనివాస్, అధికారు ల సంఘం సహాయ కార్యదర్శి హరికృష్ణ ఓం ప్రకాశ్, ఆంధ్రాబ్యాంకు అధికారుల సంఘం ఆల్‌ఇండియా ఆరగ్నైజింగ్ సెక్రెటరీ ఎస్‌వి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని హోటల్లో టాస్క్‌ఫోర్స్ దాడులు

సుభాష్‌నగర్: నగరంలోని పలు హోటళ్లపై టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్లు, ఆహారకల్తీ నిరోధక శాఖాధికారి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఈ తనిఖీలు కొనసాగాయి. నగరంలోని పలు హోటళ్లపై తనిఖీలు నిర్వహించి సాంపిళ్లను సేకరించారు. నిలువ ఉంచిన ఆహార పదార్థాలను సేకరించారు. సాంపిళ్లను ల్యాబ్‌కు పంపించనున్నారు. ఈ తనిఖీలో కానిస్టేబుళ్ల ఘఫర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

టీయూలో వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయంలో వినాయక ఉత్స వాల్లో భాగంగా సోమవారం వినాయక ఉత్సవ కమిటీని విద్యార్థులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఇన్‌చార్జిగా అనిల్, అధ్యక్షునిగా అశోక్‌లను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాకేష్, కోశాధికారిగా రవీందర్, సభ్యులుగా సంతోష్‌నాయక్, ప్రశాంత్, జీవన్, రాజు, సురేష్, అన్వేష్, గణేష్, చందర్‌లను ఎన్నుకున్నారు.

జగదాంబా ఆలయంలో గిరిజనుల పూజలు

జక్రాన్‌పల్లి : మండలంలోని మునిపల్లి గ్రామ ప రిధిలో గల నల్లగుట్ట తండాలో గల జగదాంబా ఆలయంలో గిరిజన భక్తులు పూజలు చేశారు. శ్రావణమాసం ముగిసిన తర్వాత గిరిజనులు పూజలు చేసి మొక్కులను తీర్చుకున్నారు. ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. బంజారభేరి జిల్లా కన్వీనర్ సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై కళాశాల విద్యార్థులకు అవగాహన

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వ్యక్తిత్వ వికాసంపై ప్రముఖ వ్యక్తిత్వ నిపుణులు కార్మిక శాఖ అధికారి యోహాన్ పరీక్షల సమయంలో సన్నధం కావాల్సిన అంశాలు, పోటీ పరీక్షల అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కామధేను కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

సిరికొండ : కామధేను జూనియర్ కళాశాలలో ప్రెషర్ డే సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్పల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్రాం రజియొద్దీన్ హాజరై మాట్లాడుతూ మారుమూల ప్రాంతాన గల సిరికొండలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న కామధేను కళాశాల యాజమాన్యానికి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. కళాశాల ప్రిన్స్‌పాల్ లింబాద్రి, జూనియర్ కాలేజ్ అధ్యాపకుడు బాలాజీ, ఏసీఎస్ డైరెక్టర్ నర్సయ్య, రామకృష్ణ విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయుడు బాలు ఆర్టీసీ పీఆర్వో నందు, నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా రాజ బహద్దూర్ రామారెడ్డి జయంతి వేడుకలు

మోపాల్: రాజబహద్దూర్ కోత్వాల్ వెంకటరామారెడ్డి 149వ జయంతి వేడుకలను మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని బోర్గాం(పి) మోటాటిరెడ్డి కల్యాణ మండపంలో మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈగరమేష్‌రెడ్డి, మోటాటిరెడ్డి కల్యాణ మండపం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి విక్రంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఎర్రన్న, సాయిరెడ్డి ఆధ్వర్యంలో వెంకట రామారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బోర్గాం(పి) ఉపసర్పంచ్ గంగారెడ్డి చిరంజీవి, మోపాల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రెడ్డి యువనాయకులు సీహెచ్ హన్మాండ్లు, సాయిరెడ్డి, సూర్యరెడ్డి, సీహెచ్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

బర్దిపూర్, సుద్దులంలో..

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దులం, బర్దిపూర్ గ్రామాల్లో రాజబహద్దుర్ జయ ంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

రెడీమేడ్ ఇటుకల ఫ్యాక్టరీకి నోటీసులు


డిచ్‌పల్లి: గత పది నెలలుగా ఖిల్లా డిచ్‌పల్లి శివారులో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా తిరుమల బ్లాక్స్ రెడిమెడ్ వాల్స్ నిర్మాణం చేపడుతున్న యజమాని నిలుపేష్‌సింగ్‌కు నోటీసులు జారీ చేశారు. అనుమతులు లేకుండా రెడిమెడ్ వాల్స్ చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రజాప్రతినిధుల పేర్ల చెప్పి ఎంతమందిని మోసం చేస్తావని అధికారులు మండిపడ్డారు. 24గంటల్లోగా పంచాయతీ అనుమతి తీసుకోకుంటే ఫ్యాక్టరీని మూసివేస్తామని ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈవో లక్ష్మినారాయణ, కార్యదర్శి జయశ్రీ ఉన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

జక్రాన్‌పల్లి : మండలంలోని అర్గుల్ గ్రామంలో గల జైపాల్‌రెడ్డి వ్యవసాయక్షేత్రంలో పంటసాగుపై మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిద పంటల సాగుపై రైతులకు అవగాహన కలిగించారు. జగిత్యాల వ్యవసాయ కళాశాల వ్యవసాయశాస్త్రవేత్త పద్మజ పసుపు, మొక్కజొన్న, ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ నవీన్‌కుమార్, వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫేసర్ డాక్టర్ రాంరెడ్డి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు సంతోష్‌కుమార్, శశిధర్, భగవాన్, ప్రవీన్, ప్రదీప్‌రెడ్డి, సమ్మయ్య, మహేశ్‌రెడ్డి, రైతులు జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

'క్రీడలు స్నేహభావానికి దోహదం'

డిచ్‌పల్లి: తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మంగళవారం రాత్రి ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో అంతర్ పాఠశాలల క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చే శారు.ఎమ్మెల్సీ వీజీగౌడ్, జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు గడిల రాములు, ఎంపీపీలు ఇందిర, గోపి, సర్పంచ్ కుమార్, వైస్ ఎంపీపీ ముత్తెన్న, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంఈవో అబ్బస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అరికెల జన్మదిన వేడుకలు



అరికెలకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు



వర్సిటీలో నర్సారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు సంబురాలు జరుపుకున్నారు. యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రశాంత్‌నాయకులు జీవన్, రవీందర్‌నాయక్, అనిల్, సాయి, తుకారాం, లింగ్యా, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్‌లో..

మోపాల్: మండలంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరిపారు. మోపాల్ టీడీపీ మండల అధ్యక్షుడు భూమయ్య, మాజీ అధ్యక్షులు మొచ్చశ్రీనివాస్, బాడ్సి సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ రాజశేఖర్, గ్రామస్తులు అరికెలకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శోభోదయం పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ

సిరికొండ : టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని సిరికొండ శుభోదయం పాఠశాలలో టీడీపీ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం అంగన్‌వాడీ పాఠశాలలో చిన్నారులకు స్వీట్లు,కేక్, అరటిపండ్లు పంచిపెట్టారు. టీడీపీ మండల అధ్యక్షుడు నరేష్, యువత మండల అధ్యక్షులు రవికుమార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముషీర్, చందర్ నాయక్, దేవేందర్, యాదవ్, పీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

'గీత కార్మికుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ'



నూతనంగా ఎన్నికైన మండల గౌడ సంఘం కార్యవర్గంతో ఎమ్మెల్సీ వీజీగౌడ్

జక్రాన్‌పల్లి : తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ గౌడ్‌లు, గీతకార్మికుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్సీ వీజిగౌడ్ అన్నారు. మంగళవారం జక్రాన్‌పల్లిలో మండల గౌడ సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్సీ వీజిగౌడ్ హాజరై మాట్లాడారు. గౌడలు, గీత కార్మికుల అభివృద్ధికి 3వ విడత హరితహారం కార్యక్రమంలో ప్రతిగ్రామంలో గీత, తాటి వనాలు నాటించామన్నారు. గౌడ, గీత కార్మికుల అభివృద్ధే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యం అన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు తనూజరెడ్డి, పడకల్ ఎంపీటీసీ సుజాత, మండలగౌడ్ సంఘం అధ్యక్షుడు రవిగౌడ్, వివిధ గ్రామాల గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల బలోపేతానికి వినతి

ధర్పల్లి : స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి మంగళవారం సచివాలయంలో పంచాయత్ రాజ్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో మండల పరిషత్, గ్రామ పంచాయతీలలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఎదుర్కొంటు న్న నిధుల కొరతపై మంత్రికి వివరించా రు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రభుత్వం స్థానిక సంస్థలకు అదనపు అభివృద్ధి నిధులు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వాలని మంత్రి జూపల్లికి వినతి

డిచ్‌పల్లి: స్థానిక సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిధులు ఇచ్చి మౌలిక సమస్యలు పరి ష్కరించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ భూపతిరెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు.

కస్తూర్బాలో విద్యార్థినులకు దరఖాస్తుల ఆహ్వానం

సిరికొండ: మండలంలో గల పెద్దవాల్గోట్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తిగల బాలికలు దరఖాస్తులు చేసుకోవాలని మండల ఇన్‌చార్జీ ఎంఈవో శ్రీనివాస్ కోరారు. 6తరగతిలో15 సీట్లు, 7వ తరగతిలో పది సీట్లు, 9వ తరగతిలో ఐదు సీట్లు ఖాళీగా ఉన్నాయని ఎంఈవో తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మంచి భోజనం ఉచిత పుస్తకాలు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

నిర్వాసితులకు న్యాయం చేయాలి..

■ 'మంచిప్ప'పై ప్రజాభిప్రాయ సేకరణలో నేతల డిమాండ్

(నిజామాబాద్, ఆంధ్రజ్యోతి) : మంచిప్ప రిజర్వాయర్ భూనిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని పలు పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని 20, 21వ ప్యాకే జీల కింద నిర్మిస్తున్న మంచిప్ప రిజర్వాయర్‌పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో వారు పాల్గొని తమ అభిప్రాయాలను వెలుబుచ్చారిలా..

భూమికి బదులు భూమి ఇవ్వాలి..



రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలి. భూసేకరణ చట్టం 2013 ప్రకారం పరిహారం అందించాలి. భూములు కోల్పోతున్న గ్రామాల్లో కొన్ని ఇండ్లకు నెంబర్లు లేవు. మరికొన్ని ఇండ్లకు గుర్తింపు లేదు. కొంత మంది రైతుల భూములకు పట్టాలు లేవు. వారిని ఎట్లా ఆదుకుంటరు. భూసేకరణకు ముందే రైతులు, ఇతరుల ఇళ్లకు నెంబర్లు ఇవ్వాలి. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావ రణానికి కూడా నష్టం జరుగుతుంది. 786 ఎకరాల అటవీ భూమి కూడా కోల్పోతుంది. ఇవన్నీ పరిగణలోకి తీసుకొని రైతులకు మేలు చేయాలి. **-ప్రభాకర్, న్యూడెమోక్రసీ,**

మేము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు..



మేము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. భూనిర్వాసితులకు న్యాయం చేయాలంటున్నాం. ఇప్పటికి మంచిప్ప రిజర్వాయర్ డీపీఆర్‌ను ప్రకటించలేదు. ఎన్ని భూములు తీసుకుంటారో చెప్పడం లేదు. భూములు కోల్పోయిన వారికి ఇళ్లు ఉన్నా లాభం లేదు. కూలీలకు ఎలాంటి పరిహారం ఇస్తారో స్పష్టత లేదు. పట్టాలు లేనివారికి అసైన్డ్ భూముల వారికి ఎలాంటి పరిహారం ఇస్తారో చెప్పడం లేదు. ఎకరాకు పన్నెండున్నర లక్షల రూపాయలు ఇవ్వాలి. ఇంటికో ఉద్యోగాన్ని కల్పించాలి. భూమికి బదులు భూములు ఇవ్వాలి. నిర్వసితులకు న్యాయం చేస్తేనే ప్రాజెక్టుకు సహకరిస్తాం. లేకుంటే వారి తరపున ఆందోళనలు నిర్వహిస్తాం. **-పెద్ది వెంకట్రాములు, సీపీఎం**

ప్రాజెక్టుపై ఇంకా స్పష్టత లేదు..



ప్రాజెక్టు నిర్మాణంపై పూర్తిస్థాయి స్పష్టత లేదు. పర్యావరణ ప్రజాభిప్రాయ వేదిక భూములు కోల్పోయే గ్రామాల్లో నిర్వహించాలి. 80 శాతం మంది ఒప్పుకుంటేనే భూములు తీసుకోవాలి. వారి అభిప్రాయాలకు విలువ ఇవ్వాలి. ఇవన్నీ చెప్పకుండానే నిజామాబాద్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. భూములు కోల్పోయే వారి త్యాగాలకు ఎలాంటి పరిహారం ఇస్తారు. భూసేకరణ చట్టం 2013 ప్రకారం వారికి పూర్తిస్థాయి పరిహారం అందించాలి. వారికి న్యాయం చేయాలి. వారు పూర్తిస్థాయి ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలి.

-కంజర భూమయ్య, సీపీఐ

భూ నిర్వాసితులను ఆదుకోవాలి...



మంచిప్ప రిజర్వాయర్ కింద భూములు కోల్పోయే వారిని ఆదుకోవాలి. వారికి జీవితంపై భరోసా కల్పించాలి. భూసేకరణ చట్టం 2013 ప్రకారం పరిహారం చెల్లించాలి. భూములతో పాటు ఇళ్లు, జంతువులకు కూడా పరిహారం ఇవ్వాలి. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి. ఈ రిజర్వాయర్ పెంపువల్ల పర్యావరణానికి కూడా ఇబ్బందులే ఏర్పడుతున్నాయి. హరితహారం కింద చెట్లు పెడుతున్నా ప్రాజెక్టు కోసం 786 ఎకరాలు పోతుంది. వాటిలో ఉన్న చెట్లు, జీవజాతులు దెబ్బతింటున్నాయి. రిజర్వాయర్ ముంపుకు గురయ్యే వారిని పూర్తిస్థాయిలో ఆదుకోవాలి. **-ఆకుల పాపయ్య, రైతుకూలీ సంఘం**

ప్రాజెక్టుతోనే అభివృద్ధి..



మంచిప్ప రిజర్వాయర్‌తోనే జిల్లా అభివృద్ధి చెందుతుంది. సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. మంచిప్ప రిజర్వాయర్ ద్వారా మూడు నియోజకవర్గాల్లో రెండు పంటలు పండుతాయి. రైతులు అభివృద్ధి చెందుతారు. భూనిర్వసితులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

-ఈగ గంగారెడ్డి, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

హలో..హలో.. రుద్రూరు అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036918	ఏవో	8886613142	సీఐ	9490619670
ఎంపీడీవో	9989050851	పశువైద్యాధికారి	7396161012	ఎస్‌ఐ	8179333213
ఏపీవో	70955101129				
ఏపీఎం	8790990140	ఎంఈవో	9705984186	విద్యుత్ ఏఈ	9440811656

ఇంటర్వ్యూ

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం



శ్యామల, ప్రత్యేకాధికారిణి, కస్తూర్బా గాంధీ పాఠశాల, రుద్రూరు

ఆంధ్రజ్యోతి: ఇప్పటివరకు పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చేరారు?

అధికారిణి: ఇటీవలే నూతనంగా ఏర్పడిన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో మొదటి సంవత్సరం ఆరో తరగతిలో 18, ఏడో తరగతిలో 13మంది విద్యార్థినులు చేరారు.

ఆంధ్రజ్యోతి: ఇంకా పాఠశాలలో ఎన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయి?

అధికారిణి: పాఠశాలలో 6, 7 తరగతులకుగానూ 40 సీట్లు వంతున ఉండగా, 6వ తరగతిలో 30మంది దరఖాస్తు చేసుకుని 18మంది, 7వ తరగతికి 16మంది దరఖాస్తు చేసుకోగా, 13మంది విద్యార్థినులు వస్తున్నారు. ఇంకా దరఖాస్తులు స్వీకరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? నాణ్యత పాటిస్తున్నారా?

అధికారిణి: విద్యార్థినుల భోజన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నాం. వారంలో ఐదుసార్లు గుడ్డు, ఆదివారం మాంసాహారం, తినని వారికి పండ్లు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: అద్దె భవనంలో తాగునీరు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు? నిజమేనా?

అధికారిణి: అద్దె భవనంలో సకల సౌకర్యాలున్నప్పటికీ తాగునీరు లేక మొదట్లో ఇబ్బందిపడ్డాం. గత రెండు రోజులుగా మినరల్ వాటర్ బాటిళ్లను తెప్పిస్తున్నాం.

లెన్స్‌స్టోరీ

వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడండి సారూ..



కళాశాల ఆవరణలో నిలిచిన వర్షపునీరు

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వర్షపునీరు నిలిచి ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కళాశాల ప్రాంగణమంతా నీరు నిలిచి, చిన్నపాటి చెరువులా దర్శనమిస్తుంది. దీంతో విద్యార్థులకు తరగతి గదులకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే కళాశాల ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

- బోధన్ టౌన్

హరితహారం అమలు తీరు ఇదేనా?

● పంచాయతీ కార్యాలయంలో మూలకు చేరిన మొక్కలు



కల్లూర్ గ్రామపంచాయతీలో మూలన పడేసిన హరితహారం మొక్కలు

కోటగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమం ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. హరితహారం పేరుతో మొక్కలు నాటుతున్నామని చెబుతున్న సిబ్బంది మొక్కలను ఎక్కడపడితే అక్కడే వదిలిపెడుతున్నారు. మండలంలోని కల్లూర్ గ్రామానికి నాలుగు వేల మలబారు వేపమొక్కలను నాటేందుకు తీసుకువచ్చారు. వీటిలో కొన్నింటిని మాత్రమే నాటి, మిగిలిన వాటిని గ్రామపంచాయతీ కార్యాలయంలో మూలనపడేశారు. గత రెండురోజులుగా వర్షానికి తడుస్తూ మొక్కలు వృథా అవుతున్నాయి. మొక్కలు నాటకుండానే పాడై పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనావుంది.

నేడు సాలూరాలో ఎంపీ పర్యటన

బోధన్: మండలంలోని సాలూరాలో బుధవారం ఎంపీ కవిత పర్యటించనున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు సాలూరాలో లైబ్రరీ రూం, మినీ బస్టాండ్, మహిళా మండలి భవనం, సీసీరోడ్లు, అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవం అనంతరం బలహీన వర్గాల కాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొననున్నారు.

బోయి కమిటీ ఎన్నిక

రుద్రూరు: బోయి పారిశ్రామిక సంఘం నూతన కమిటీని మంగళవారం గంగపుత్ర సంఘంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతల గంగాధర్, ఉపాధ్యక్షుడిగా పెద్ద వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా చిల్లపల్లి సాయిలు, డైరెక్టర్లుగా బోజేడీ గంగాధర్, ఊరడి శంకర్, బోయి గంగారాం, మడిగెల పోశెట్టి, దాల్ముల్క నగేష్, బొప్పాపూర్ సాయిలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

'మండలంలో జరిగే అభివృద్ధి పనులకు తోడ్పాటునందిస్తాం'

నవీపేట: మండలంలో జరిగే అభివృద్ధి పనులకు తమవంతు తోడ్పటునందిస్తామని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాంకిషన్‌రావు అన్నారు. స్థానిక జడ్పీ బాలుర పాఠశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఇటీవల జడ్పీ బాలుర పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి సహకారమందించిన ప్రముఖ వ్యాపారవేత్త భవంతిదేవిదాసును అభినందిస్తున్నామన్నారు. మండలంలో ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులకు నిధులను కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. నవీపేటలో నిర్మించిన పాలిటెక్నిక్ భవనం ప్రారంభోత్సవ దశలోనుందని, అలాగే ఆర్టీసీ బస్టాండ్‌కు ప్రహరీ, నవీపేటలో 50లక్షల రూపాయల నిధులతో సీసీరోడ్ల నిర్మాణం పూర్తిచేయడం జరిగిందన్నారు. ఎంపీ కవిత సూచన మేరకు నవీపేటలోని మార్కెట్‌యార్డు అభివృద్ధికి 15లక్షల రూపాయలు మంజూరుచేయడం జరిగిందన్నారు. తనతోపాటు అనేకమంది ఇక్కడే చదువుకుని వివిధ రంగాల్లో స్థిరపడ్డారని ఆయన పేర్కొన్నారు. ఆయనవెంట ఎంపీపీ రాజేందర్‌గౌడ్, ఉప సర్పంచ్ తెడ్డు పోశెట్టి, ఎంపీటీసీ సూరిబాబు, భవంతిదేవిదాసు, భూంరెడ్డి, మోస్రా సాయిరెడ్డి, డాంగె శ్రీనివాస్, సాయిబాబాగౌడ్, ఈఎం.గంగాధర్, నర్సింలు యాదవ్, ముస్తాక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక వివాహ యత్నాన్ని అడ్డుకున్న అధికారులు

నవీపేట: మండలంలోని ఫత్తేనగర్‌లో మంగళవారం 17 సంవత్సరాల బాలిక వివాహ యత్నాన్ని అడ్డుకోవడం జరిగిందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. ఫత్తేనగర్‌కు చెందిన రహీముద్దీన్ అనే వ్యక్తికి ఇదివరకే వివాహం కాగా, అతనికి భార్య, ఓ కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారని, తిరిగి అదే గ్రామానికి చెందిన 17సంవత్సరాల బాలికను రెండో వివాహం చేసుకునేందుకు యత్నిస్తున్నట్లు 1098కు సమాచారం రావడంతో తాము ఫత్తేనగర్ గ్రామాన్ని సందర్శించి, బాలిక కుటుంబసభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. రహీముద్దీన్ గతంలో ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లి ఇటీవలే స్వదేశం వచ్చాడని, తిరిగి మంగళవారం దుబాయ్ వెళ్లాల్సివుండగా రెండో వివాహ యత్నం చేయడంతో తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారని పేర్కొన్నారు. మైనర్ బాలికకు వివాహం జరిపించబోమని కుటుంబసభ్యులతో హామీ పత్రాన్ని రాయించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఖుద్దుస్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శివ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలను తొలగించడంపై పోలీసులకు ఫిర్యాదు

ఎడపల్లి: స్థానికంగా ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ఫ్లెక్సీలను తొలగించినవారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాసాడ నర్సింగ్ డిమాండ్ చేశారు. స్థానికంగా మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, ఫ్లెక్సీలను అకారణంగా తొలగించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీలు ఆకుల సురేష్, సమీనాఆసిఫ్, బోధన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జిల్లా బీసీసెల్ కన్వీనర్ పెర్క లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గంగాధర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షర్షన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్‌గౌడ్, సూరిబాబు, రత్నకర్, శివయ్యగౌడ్, స్వామిగౌడ్, సంతోష్‌గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'సాటాపూర్‌గేటును దుబ్బాతండాలో కలపాలి'

ఎడపల్లి: మండలంలోని సాటాపూర్‌గేటును దుబ్బాతండాలో కలపాలంటూ తండావాసులు గ్రామపంచాయతీ వద్ద ధర్నా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీలో మంగళవారం ప్రత్యేక గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాతండాను పంచాయతీగా ఏర్పాటుచేయాలని తీర్మానించగా, అక్కడికి చేరుకున్న తండావాసులు తండాతోపాటు సాటాపూర్ గేటును కూడా కలపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై కాలనీవాసులు రెండుగంటలపాటు గ్రామపంచాయతీ గేటువద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు. వారి డిమాండ్‌ను డీపీవోకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, ప్రభుత్వ గైడెన్స్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో ఆందోళనకారులను సముదాయించారు. ఈ ఆందోళనకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధికారప్రతినిధి డల్లా సురేష్‌పాటు పలువురు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాతండావాసులు రవినాయక్, దశరథ్, తండావాసులు పాల్గొన్నారు.

'నిజాం షుగర్స్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి'



ధర్నా చేస్తున్న నిజాంషుగర్స్ రక్షణ కమిటీ నాయకులు

బోధన్: నిజాం షుగర్స్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఈ సీజన్‌లోనే నడపాలని నిజాం షుగర్స్ రక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని నాగన్‌పల్లి బ్రిడ్జి వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రక్షణ కమిటీ నాయకులు మాట్లాడుతూ, ఫ్యాక్టరీ అక్రమ లే ఆఫ్‌ను ఎత్తివేసి, కార్మికులకు రావాల్సిన వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తమ బతుకులు బాగుపడతాయని పాలకుల వాగ్దానాలను నమ్మి ప్రజలు గెలిపిస్తే, మూడు సంవత్సరాలైనా ఫ్యాక్టరీ ఊసే ఎత్తడం లేదన్నారు. రక్షణ కమిటీ దీర్ఘకాలిక ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం సానుకూలంగా స్పందించకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఫ్యాక్టరీని శాశ్వతంగా మూసివేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఫ్యాక్టరీని ప్రభుత్వపరం చేసుకుని, కార్మికులకు రావాల్సిన వేతనాలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. రక్షణ కమిటీ కన్వీనర్ రాఘవులు, నాయకులు గుణప్రసాద్, రమేష్, అల్లె రమేష్, రవీందర్‌రెడ్డి, శంకర్ గౌడ్, ఏశాల గంగాధర్, మహేష్, రవిశంకర్‌గౌడ్, ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నిజాం షుగర్స్ వ్యవహారంలో ఎంపీ కవిత స్పందించాలని చెరకు రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం హున్సలో చెరకు రైతులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. టీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు నిజాం షుగర్స్‌కు పూర్వవైభవం తెస్తామని చెప్పారని, అధికారంలోకి వచ్చిన తరువాత లేఆఫ్ పేరిట మూసివేశారన్నారు. నిజాం సుగర్స్‌పై ఎంపీ కవిత స్పందించి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో హున్స, మందర్నా, ఖాజాపూర్ చెరకు రైతులు చీల శంకర్, ముద్దె ఈర్వంత్‌రావుపటేల్, మాధవరావు, పల్లె గంగారాం, మర్కల్ శివకుమార్, మందర్నా రవి, రమేష్, అశోక్, సాయిలు, శంకర్ పాల్గొన్నారు.

బినోలలో కుస్తీ పోటీలు

నవీపేట: మండలంలోని బినోలలో మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. పోలాల అమావాస్యను పురస్కరించుకుని ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. విజేతలకు నగదు పురస్కారాన్ని అందజేశారు. అంతకుముందు పోలాల అమావాస్య సందర్భంగా గ్రామంలో ఎద్దుల జతలను గ్రామంలో ఊరేగించారు.

అవగాహన సదస్సుకు తరలివెళ్లిన జిల్లా ఎంపీపీలు

ఎడపల్లి: హైదరాబాద్ నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌లో నాలుగు రోజులపాటు జరుగనున్న పంచాయతీరాజ్‌శాఖ అభివృద్ధి పనుల నిర్వహణ అవగాహన సదస్సు పాల్గొనేందుకు నిజామాబాద్ జిల్లా నుంచి నలుగురు ఎంపీపీలు ఎంపికయ్యారు. నిజామాబాద్ గ్రామీణం, జక్రాన్‌పల్లి, ధర్పల్లి, ఎడపల్లి మండలాల ఎంపీపీలు ఈ సదస్సుకు హాజరయ్యేందుకు మంగళవారం తరలివెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగే వివిధ రకాల పనులు, వాటి నిర్వహణ తదితర అంశాలపై ఈ శిక్షణ కొనసాగుతుందని ఎడపల్లి ఎంపీపీ రజితాయాదవ్ పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
నిజామాబాద్ అర్బన్
నిజామాబాద్ । బుధవారం 23 ఆగస్టు 2017
నిజామాబాద్ దక్షిణం । నిజామాబాద్ ఉత్తరం

కేసు నమోదు

ఖిల్లా : నగరంలోని ఐదో టౌన్ పరిధిలో లోకల్ చానల్‌కు సంబంధించిన కేబుల్ వైరను కట్ చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్‌రెడ్డి తెలిపారు. వర్ని చౌరస్తా నుంచి నాగారం వెళ్ళన్న కేబుల్‌వైరను వాసు, బాలరాజు అనే వ్యక్తులు కట్ చేశారు. చానల్ చీఫ్ బ్యూరో ధనుంజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ విచారణ కేంద్రం

నిజామాబాద్	08462 - 220011
నిజామాబాద్	99592 26022
కామారెడ్డి	08468 - 220281
ఆర్మూర్	73828 43238

ఇంటర్వ్యూ

వివాహ నమోదు చట్టం ప్రకారం మ్యారేజీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



దేవిదాస్, మ్యారేజీ రిజిస్ట్రేషన్ అధికారి

ఆంధ్రజ్యోతి: వివాహ నమోదు చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

అధికారి: వివాహ నమోదు చట్టం 2002 సంవత్సరంలో మే 21న చట్టబద్ధత కల్పించబడింది. దీని ప్రకారం ప్రతీ ఒక్క భారతీయుడు వివాహం చేసుకున్న అనంతర రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయించుకోవాలి.

ఆంధ్రజ్యోతి: వివాహ నమోదు అధికారిగా ఎవరెవరికి అధికారం ఇచ్చారు?

అధికారి: గ్రామ పంచాయతీలో సెక్రెటరీలకు, పురపాలక సంఘంలో కమిషనర్లు కార్పొరేషన్‌లలో వివాహ నమోదు అధికారులుగా వ్యవహరిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: వివాహ నమోదు రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలి?

అధికారి: వివాహం జరిగిన అనంతరం పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తె, వారి తల్లిదండ్రులు వివాహ నమోదు దరఖాస్తు పత్రాన్ని పూర్తిచేసి ఇవ్వాలి. వివాహం జరిగిన 30 రోజులలోపు, దాటితే 60 రోజులలోపు 100 రూపాయల రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: వివాహ నమోదు ధ్రువీకరణ ఎలా చేస్తారు?

అధికారి: వివాహం అనంతరం జంట తమ పూర్తి వివరాలు అందజేసిన తర్వాత విచారణ చేపట్టి ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి: పెళ్లికి చట్టబద్ధత ఎందుకు కల్పించుకోవాలి?

అధికారి: పెళ్లికి చట్టబద్ధత కల్పించుకోవడం వలన మోసాలను నివారించవచ్చు. న్యాయపరమైన అంశాల్లో ఆధారంగా ఉపయోగపడుతోంది. వివిధ ప్రభుత్వ పథకాలైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి వాటికి రుజువుగా సమర్పించవచ్చు.

ఆంధ్రజ్యోతి: మ్యారేజ్ సర్టిఫికెట్‌తో ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయి?

అధికారి: విదేశాలకు వెళ్లేవారికి, సైనిక ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారికి వారి కుటుంబ సభ్యులుగా గుర్తించడానికి ఈ ధ్రువీకరణ పత్రం ఉపయోగపడుతోంది.

-ఇందూరు

సమస్యల వలయంలో వినాయక్‌నగర్ కాలనీ

● కనీస సౌకర్యాలు కరువు ● గుంతలమయమైన రోడ్లు..
● రోగాల బారిన పడుతున్న ప్రజలు ● పట్టించుకోని అధికారులు

జర దేఖో!!



గుంతలమయమైన రోడ్లు ఇలా..



ఇందూరు: నగరంలో గల కాలనీలలో కనీస సౌకర్యాలు కరువవుతున్నాయి. పాలకులు, అధికారుల ఉదాసిన వైఖరితో మౌలిక సదుపాయాల కల్పనకు నోచుకోకపోవడం కనీస వసతులు కరువయ్యాయి. దీంతో సదరు కాలనీల ప్రజలు ప్రతినిత్యం సమస్యలతోనే సహవాసం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. నగరంలోని పులాంగ్ పక్కనగల వినాయక్‌నగర్ కాలనీలో సిమెంట్ రోడ్లు భూగర్భ మురికి కాలువల నిర్మాణంపేర తవ్వివదేశారు. ఏడుపాయల దుర్గమ్మ గుడి ఎదుట ఇప్పటికి మట్టిరోడ్డే దర్శనమిస్తుంది. కొన్ని చోట్ల వేసిన రోడ్డు సీసీతో నిర్మించినప్పటికీ పాడయి పోయి నడకకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. గతంలో గుంతలు పడిన రోడ్లన్నీ అతి కష్టం మీద నడకసాగించిన పాదచారులు, వాహనదారులకు భూగర్భ డ్రైనేజీ నిర్మాణం కోసం తవ్విన గుంతలు సరిగా పూడ్చలేదు. దీంతో కాలనీలో రోడ్లన్నీ మట్టి రోడ్లుగా మారిపోయి దుమ్ము ధూళితో తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాలనీలో ఇళ్ల పక్కన డ్రైనేజీ నిర్మాణంలేక రోడ్లపైనే మురికి నీరు పారుతోంది. మురికి కాలువలు నిర్మాణం లేక మురుగు నీటితో పరిసరాల ప్రాంతాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. మురుగునీరు పారకపోవడంతో పరిసరాలు దుర్గంధం వెదజల్లి రోగాల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో రాత్రి వేళల్లో ధ్వంసమైన రోడ్లపై నడవడం నరకంగా మారి ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధి కారులు, పాలకులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు చేయిస్తున్నా..



డివిజన్ పరిధిలోని సమస్యలు ఉన్నమాట వాస్తవం. కొన్నిచోట్ల ఇప్పటికే సీసీరోడ్లు వేయించాం. మరికొన్నిచోట్ల రోడ్లు వేయించాల్సి ఉంది. ప్రాధాన్యతను బట్టి అభివృద్ధి పనులు చేపడతాం. సీసీరోడ్లు మురికికాలువల కోసం ప్రతిపాదనలు చేశాం. నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తాం.

- సుదంలక్ష్మీ, 7వ డివిజన్ కార్పొరేటర్

'ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'



నిరాహార దీక్ష చేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ డిపో-1, డిపో-2ల ఎదుట మంగళవారం నిరాహార దీక్ష చేశారు. ఆర్టీసీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చారీ, సాయిలు మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రైవేటీకరణను రద్దు చేయాలని, అద్దె బస్సుల కొనసాగింపును రద్దు చేసుకోవాలని కోరారు. ఆర్టీసీలోని వివిధ సమస్యలపై పోరాటాలు చేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ అన్ని వర్గాల కార్మికుల వారి మద్దతును తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారాజన్న, రాజేందర్, డివిజనల్ ప్రసిడెంట్, సాయిప్రసాద్, సత్తెయ్య, జేఎస్‌రావ్, అబ్బయ్య, సుధాకర్, వాసీం, లింబాద్రి, నారాయణ, పాండురంగం, వర్మ, నారదేవ్, సాయిలు, శంకర్, పీపీరావు, కిషన్, సింగ్, శంకర్‌లు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక



మాట్లాడుతున్న వెంకులు

పెద్దబజార్ : బీసీ విద్యార్థి సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. వెంకులు అన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేఖ విధానాలపై పోరాటం చేస్తామన్నారు.

నూతన కార్యవర్గం ఇదే..

జిల్లా అధ్యక్షుడిగా నవాత్ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈర్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా జి. వెంకట్‌యాదవ్, సహాయ కార్యదర్శిగా నరేష్, కమిటీ సభ్యులుగా అఖిల్, మహేష్, సతీష్, నందకిశోర్, దేవేందర్, శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రమేష్, జిల్లా కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు.

'అర్జున్‌రెడ్డి సినిమాలో అసభ్యకరంగా ఉన్న పోస్టర్లు'

పెద్దబజార్ : నగరంలోని పులాంగ్ రోడ్డులోగల దేవి టాకీస్ దగ్గర అర్జున్‌రెడ్డి అనే సినిమాలో అసభ్యకరంగా ఉన్న పోస్టర్లను తగలబెట్టినట్లు బీజేవైఎం నగర ప్రధాన కార్యదర్శి పబ్బసాయిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసభ్యకరంగా ఉన్న పోస్టర్‌లను చించి తగలపెట్టామని తెలిపారు. ట్రైలర్ డైలాగ్‌లు కూడా అసభ్యకరంగా ఉన్నందున వాటిని తొలగించాలన్నారు. సినిమాను కూడా అడ్డుకుంటామని చిత్ర బృందాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తోంది'



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజేశ్వర్

నిజామాబాద్ అర్బన్: గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయంతో ముడిపడిన కులవృత్తులను సీఎం కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్సీ రాజేశ్వర్ అన్నారు. మంగళవారం ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఎరుకల గిరిజనుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒకప్పుడు వర్షం పడితే చాలు రైతులు కుమ్మరి, కమ్మరి దగ్గరకు పరుగులు పెట్టేవారని అలాంటి పరిస్థితులు మళ్లీ రావాలనే సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే గొల్లకుర్మలకు గొర్రెలు పంపిణీ చేస్తున్నామని, ఎరుకల గిరిజనుల అభివృద్ధికి సైతం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ఎరుకల హక్కుల పోరాట సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయికుమార్ అధ్యక్షత వహించగా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మురళి, గొర్రెలు, మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షుడు భూమన్న, టీఆర్ఎస్ నాయకులు స్వామి, దాసరి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

'వాసవి వనితా క్లబ్ సేవలు అభినందనీయం'



స్టీల్ సామగ్రి అందజేస్తున్న దృశ్యం

ఇందూరు: వాసవి వనితాక్లబ్ వినాయకనగర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆదికేశవన్, గవర్నర్ అలిమిల్ల మనోజ్‌కుమార్‌లు అన్నారు. మంగళవారం వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు జిల్లా విజిట్ సందర్భంగా నగరంలోని వినాయకనగర్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వేదిక ఫంక్షన్ హాల్‌లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగ విద్యార్థులకు అవసరమైన స్టీల్ ప్లేట్లు, వాటర్ ప్యూరి ఫైర్, కుర్చీలు, స్టీల్ డబ్బాలు, బియ్యం, సౌభాగ్యము కార్యక్రమంలో భాగంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. ట్రాఫిక్ పోలీసులకు పులాంగ్ చౌరస్తా వద్ద బారికేడ్‌ను అందజేశారు. ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆదికేశవన్, డాక్టర్ భాగ్యలక్ష్మి, వనితక్లబ్ కార్యదర్శి గంప శ్రీలత, కోశాధికారి ఎర్రభారతి, ప్రతినిధులు వీరేశం, రమేష్, గాలినాగరాజు, విశ్వనాథం, శ్రీనివాస్, మాధాని శ్రీధర్ పాల్గొన్నారు.